# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 10-9-2023 | RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 | సంపుటి :30 | సంచిక: 32 | పేజీలు:6 | వెల: రూ.1/-


## దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన జీ20 సమావేశాలు

**–భారత్ మిమ్మల్ని స్వాగతిస్తోంది..మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ..**




న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దేశ రాజధాని ఢిల్లీలో జీ20 సమావేశాలుఇవాళ ప్రారంభం అయ్యాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. భారత్ మండపంలో జరుగుతున్న కార్యక్రమానికి ఆయన తన టీమ్‌తో హాజరయ్యారు. ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. భారత మండపంలో ఏర్పాటు చేసిన కోణార్క్ వీల్ వద్ద వివిధ దేశాధినేతలకు మోదీ షేక్ హ్యాండ్ ఇచ్చారు. బైడెన్ వచ్చిన సమయంలో కోణార్క్ వీల్ గురించి మోదీ వివరించారు. ఆ తర్వాత రౌండ్‌టేబుల్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. కొత్తగా జీ20లో సభ్యత్వం సాధించిన ఆఫ్రియా యూనియన్ అధినేతను ప్రధాని స్వాగతించారు. ఆయన్ను ఆలింగనం చేసుకుని కుర్చీలో కూర్చోపెట్టారు.మరో వైపు ప్రధాని మోదీ కూర్చున్న కుర్చీ వద్ద టేబుల్‌పై ఉండే దేశం నేమ్‌ప్లేట్‌పై భారత్ అని రాసి ఉంది. గత కొన్ని రోజుల నుంచి దేశం పేరు మార్పు గురించి తీవ్ర స్థాయిలో చర్చ సాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు అంతర్జాతీయంగా భారత్‌ను ఇండియాగా గుర్తించే వారు. ఇప్పుడు తొలిసారి ఓ అంతర్జాతీయ సమావేశంలో ఇండియాను భారత్‌గా గుర్తిస్తూ.. రౌండ్‌టేబుల్‌పై దేశం నేమ్‌ప్లేట్‌ను ఏర్పాటు చేశారు. జీ20 ప్రతినిధులను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ ప్రసంగిస్తున్న చైర్ వద్ద ఉన్న నేమ్‌ప్లేట్‌లో భారత్ అని రాసి ఉంది. మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ.. భారత్ మిమ్మల్ని స్వాగతిస్తోందన్నారు.

## తెలంగాణ పోలీస్ సామాజిక, డిజిటల్ ను ప్రశంసించిన లోక్‌సభ సెక్రటేరియట్ బృందం

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ పోలీస్ సామాజిక, డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రజలకు అత్యంత వేగంగా సేవలు అందిస్తున్నదని లోక్‌సభ సెక్రటేరియట్ సీనియర్ అధికారుల బృం దం ప్రశంసించింది. చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఇటీవల మీడియా మేనేజ్‌మెంట్, డిజిటల్ పీఆర్ సామర్థ్య నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశంలోని ప్రభుత్వశాఖల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పీఆర్ మేనేజ్‌మెంట్ ప్రజలకు అత్యంత చేరువలో ఉన్నదని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారులు కితాబిచ్చారు.సామాజిక మాధ్యమాల్లో తమకున్న పరిమితులతో చట్టబద్ధంగా ప్రజలకు సరై న అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసుల సోషల్‌మీడియా, పీఆర్ మేనేజ్‌మెంట్‌పై బృందానికి రాష్ట్ర అధికారులు పలు విషయాలను తెలియజేశారు. 'ప్రతి ఠాణా కు సామాజిక మాధ్యమాల్లో ఖాతా తెరిచి వాటి ద్వారా స్థానిక ప్రజలను అప్రమత్తం చేస్తూ సమాచారాన్ని చేరవేస్తున్నాం. ప్రజలకు పోలీసులు చేరువ కావడానికి వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తూ, చైతన్యపరిచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల గచ్చిబౌలీ మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో జంక్షన్‌లో ఒక వైపు రోడ్డు పూర్తిగా మూసివేయాల్సి వచ్చింది.సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు అవగాహన కల్పించాం.

ఐటీ ఉద్యోగుల అభిప్రాయాలను, సలహాలు, సూచనలు తీసుకొని తగిన ఏర్పాట్లు చేశాం. నేరం చేస్తే ఎలాంటి శిక్షలు పడుతాయన్నదానిపై డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తు న్నాం. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దోచేస్తున్న ముఠాను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారు. దీంతో ప్రజల్లో వ్యక్తిగత సమాచార భద్రత ఎం త వరకు సురక్షితం అన్న అంశంపై చర్చ మొదలైంది. దీన్ని గుర్తించిన కేంద్రం వెంటనే పార్లమెంట్‌లో డాటా ప్రొటెక్షన్ బిల్లు పెట్టింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ సోషల్‌మీడియా అత్యంత ప్రభావితంగా ఉపయోగించుకోవటం వల్లే ఈ అద్భుతాలు జరిగాయి' అని వివరించారు. లోక్‌సభ సెక్రటేరియట్ అధికారుల బృందం ఈ అంశాలపై ఆసక్తి ప్రదర్శించింది.

## కొండగట్టు ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ

జగిత్యాల,సెప్టెంబర్ 9: శ్రావణమాసం సందర్భంగా జగిత్యాలలో ని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంతాలు రద్దీగా మారాయి. శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయ ప్రకార మండపములో సత్యనారాయణ వ్రతాలు, అష్టోత్తర శతనామవాలి పూజ, ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక అభిషేకం తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రధాన ఆలయంలో ఆంజనేయ స్వామితో పాటు, లక్ష్మీ, వేంకటేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. అనుబంధ ఆలయాలుభేతాల స్వామి, మునిగుహలు, కోదండ రామాలయం, సీతమ్మ కన్నేటిధార,బొజ్జ పోతన, కొండల రాయుడి పాదుకల ముద్రలు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

శనివారం స్వామివారిని సుమారు 30 వేల భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కొండపైన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్ తెలిపారు.

**నేటి కందం– నేటికి అందం**

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ ఇల వ్యాధులు చుట్టుముట్టగ
బలహీనులు మనోనిగతిగ భావించుటచేసి
పలువురు యోచించి ...
'బలవన్మరణాముల నాపు' పండుగదినమున్!!



–రాధశ్రీ
సెల్:9494481210

( సెప్టెంబర్ 10 ప్రపంచ ఆత్మహత్యల వ్యతిరేక దినం...)

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు కాళోజీ : మంత్రి తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 9: ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు, కవి కాళోజీ నారాయణ రావు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా కవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పని చేశారని చెప్పారు.

1992లో భారతదేశ అత్యున్నత పద్మ విభూషన్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం సెప్టెంబర్ 9 వ తేదీన కాళోజీ జయంతని అధికార భాషా దినోత్సవంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. కొందరు మరణించినా ప్రజల మనస్సులో ఎల్లప్పుడూ జీవించే వారు కొందరే ఉంటారని, అందులో కాళోజీ నారాయణ రావు ఒకరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ స్మారక అవార్డు కు ఎంపికైన కవి జయరాజ్‌ను మంత్రి సన్మానించారు.

## రంగారెడ్డి ఎత్తిపోతల.. ప్రజలు పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 9:పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల.. ప్రజలు పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు ఇది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ నెల 16వ తేదీన నిర్వహించే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రి కేటీఆర్.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వివిధ శాఖల అధిపతులు, పూర్వ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

లఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఒకనాడు వలసలతో పడావుపడ్డ పాలమూరు జిల్లాను పాలమూరు ? రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పచ్చగా చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా లక్షల మంది పాలమూరు ప్రజలు వలస పోయే పరిస్థితి ఉండేది . కానీ నేడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయి ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లా భూములకు సైతం నీళ్లు అందిస్తామన్నారు.

లగోదావరి బేసిన్‌లో కాళేశ్వరం, కృష్ణా బేసిన్‌లో పాలమూరు–రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కట్టిందని కేటీఆర్ తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అయితే తెలంగాణ సాగునీటి రంగంలో ప్రాజెక్టులు సంతృప్త స్థాయిలో పూర్తి అవుతాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కట్టిన ప్రాజెక్టులను చూస్తుంటే.. కేవలం తెలంగాణ బిడ్డగానే కాకుండా భారతదేశ పౌరుడిగా కూడా గర్వంగా ఉందన్నారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న గొప్ప ప్రాజెక్టు ఇది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

లపాలమూరు ఎత్తిపోతల అనేక అడ్డంకులను దాటుకుని కేసీఆర్ పట్టుదలతో పూర్తయిన ప్రాజెక్టు ఇది అని మంత్రి తెలిపారు. రైతుల పొలాలకు సాగునీటితో పాటు, రాజధాని ప్రజల తాగునీటి అవసరాలు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఇంత గొప్ప సందర్భాన్ని గొప్పగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబరాలు చేసుకోవాలని సూచించారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవం సభ ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

## హైదరాబాద్‌లో పెరుగుతున్న భూముల ధరలు కేవలం ట్రైలర్ మాత్రమే

**–అసలు సినిమా ముందుంది : ఐటీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: హైదరాబాద్‌లో పెరుగుతున్న భూముల ధరలు, జరుగుతున్న అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏ నగరమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమష్టిగా, బ్యాలెన్సింగ్?గా పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ హైటెక్స్?లో ఏర్పాటుచేసిన టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్ పో–2023ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సాగునీరు, తాగునీరు, వ్యవసాయ రంగం, పరిశ్రమలు, విద్యుత్.. ఇలా అన్ని రంగాలపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం ముందుచూపుతో దృష్టి సారించిందన్నారు.తెలంగాణ రాకముందు ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉండేది, పవర్ హాలిడేస్?తో పరిశ్రమలకు సెలవులు కూడా ఇచ్చే వాళ్లని చెప్పారు. జిరాక్స్ సెంటర్ నడవాలన్నా కరెంటు ఉండేదికాదన్నారు.

కానీ, నేడు రాష్ట్రంలో 26 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. గతంలో తాగునీరుకు హైదరాబాద్ నగరంలో ఎప్పుడూ ఇబ్బంది ఉండేదని, సీఎం కేసీఆర్ దార్శకనికతతో కృష్ణా, గోదావరి నదుల నుంచి వందల కిలోమీటర్ల నీళ్లు తీసుకువచ్చి నగరవాసులకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఇటు కాళేశ్వరం, అటు పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా 10 శాతం తాగు నీటిని అందిస్తున్నామని వెల్లడించారు.

హైదరాబాద్‌కు భవిష్యత్తులో తాగునీటి కొరత ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ప్రతి ఒక్కరూ చెబుతూ ఉంటారని, సినీ హీరో రజినీకాంత్ లాంటి వాళ్ళు కూడా ఇది న్యూయార్కా లేక హైదరాబాదా అనే సందేహం వచ్చిందన్నారని గుర్తుచేశారు. విశ్వనగరంగా పోటీపడాలంటే మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వరకు మెట్రో టెండర్లు కూడా పూర్తయాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నగరం చుట్టూ మెట్రో కనెక్టివిటీ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టిందని తెలిపారు.

రాజధాని నగరానికి ఏ రంగంలో పెట్టుబడులు రావాలన్నా.. శాంతి భద్రతలు చక్కగా ఉండాలన్నారు. గతంలో ఏ పండుగొచ్చినా హైదరాబాద్‌లో వారం రోజుల పాటు కర్ఫ్యూ ఉండేదని, అయితే తెలంగాణ వచ్చిన తర్వాత అలాంటి పరిస్థితి ఇప్పటివరకు రాలేదని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగం హైదరాబాద్‌కే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పెరిగిందని వెల్లడించారు. మెట్రో రైలును విస్తరిస్తామని, మూసీ సుందరీకరణ చేస్తామన్నారు. గొప్ప విజనరీ లీడర్ మన కేసీఆర్ ఉన్నారని, హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ అంటే గచ్చిబౌలి, కొండాపూర్ అని కొంత మంది విమర్శిస్తున్నారని, న్యూయార్క్ లాంటి నగరాల్లో కూడా కొన్ని పాత పట్టణాలు ఉన్నాయని చెప్పారు. స్కై టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమ తిచ్చిందని, గ్రీన్ బిల్డింగ్స్‌ని ప్రోత్స హిస్తున్నదని వెల్లడించారు. డబ్బా బిల్డింగులే కాదు.. అట్రాక్టివ్‌గా కూడా నిర్మాణాలు జరగాలని సూచించారు. హైదరాబాద్ పడమరవైపే కాకుండా మిగతావైపుల కూడా బిల్డర్లు అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున వసతులు కల్పించిందని, సౌత్, ఈస్ట్ హైదరాబాద్‌పై బిల్డర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## పరిపాలనా సౌలభ్యం కోసమే పంచాయతీరాజ్ శాఖ పునర్ వ్యవస్థీకరణ : మంత్రి ఎర్రబెల్లి




హైదరాబాద్, సెప్టెంబర్ 9 : తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేశామని ఆశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఖైరతాబాద్, ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పీఆర్ డివిజనల్ కార్యాలయాలను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేయగా సీఈ, సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాలలో నేడు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 237 ఇంజినీరింగ్ కార్యాలయాలు ఉండగా మిషన్ భగీరథతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా పంచాయతీరాజ్ కార్యకలాపాలు విస్తరించడంతో కొత్త కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయిం చారన్నారు.

సీఎం కసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగా నాలుగు చీఫ్ ఇంజినీరింగ్ కార్యాలయాలు, 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు, 4 రోజుల్లో అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్త కార్యాలయాల కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు.దీంతో ఏఈ స్థాయితో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 740 ఖాళీ అయ్యాయి అన్నారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రవ ంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, చీఫ్ ఇంజినీర్ సంజీవ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు నాయుడి అరెస్టు

నంద్యాల సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. యాత్రలో భాగంగా నంద్యాలలో బస చేస్తున్న ఆయనను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. అంతకుముందు భూమా అఖిలప్రియ, కాలువ శ్రీనివాసులు, భూమా బ్రహ్మానందరెడ్డి, జగత్ విఖ్యాత్ రెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, బీజీ జనార్దన్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులను పోలీసులు అరెస్టుచేశారు. కాగా, ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, నోటీసులు ఇవ్వకుండా తనను ఎలా అరెస్టు చేస్తారని పోలీసులను బాబు నిలదీశారు. ఏదో జరిగి ందని తనపై కేసు పెడుతున్నారని, మీకూ, నాకు రాజ్యాంగమే ఆధారమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే హైకోర్టుకు ప్రాథమిక ఆధారాలు ఇచ్చామని పోలీసులు స్పష్టం చేశారు. రిమాండ్ రిపోర్టులో అన్నీ ఉన్నాయని చెప్పారు.టీడీపీ హాయంలో 2016 నుంచి 2019 మధ్యకాలంలో బోగస్ కాంట్రాక్టుల ద్వారా రూ.118 కోట్ల ప్రజాధనం ముడుపుల రూపంలో చేతులు మారినట్లు ఇటీవల అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ ద్వారా షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ సబ్ కాంట్రాక్టర్‌గా అవతారం ఎత్తి ఈ డబ్బులను తమ ఖాతాల్లోకి మళ్లిం చుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో స్పందించిన ఐటీ అధికారులు.. చంద్రబాబుతో పాటు శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్, యోగేశ్ గుప్తాకు నోటీసులు అందజేశారు. గత వారం వాళ్ల నివాసాల్లో తనిఖీలు కూడా చేపట్టారు. ఈ క్రమంలో బోగస్ కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్ ద్వారా ముడుపులు చేతులు మారినట్లు మనోజ్ వాసుదేవ్ అంగీకరించినట్లు ఐటీ అధికారులు వెల్లడించారు. 2016 నుంచి 2019 మధ్య ఎన్ని కాంట్రాక్టులు పొందారు అందుకు డబ్బులను ఎలా సమకూర్చారు డబ్బులు ఎలా చేతులు మారాయనే అంశాలకు సంబంధించిన వాంగ్మూలం ఇచ్చారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మనోజ్, పీఏ శ్రీనివాస్ విదేశాలకు పరారవ్వడంతో ఐటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఐటీ నోటీసుల ఆధారంగా కేసు నమోదుసిన ఏపీ సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది.

## తెలంగాణ బహుజన చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక : సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 9:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని పేర్కొన్నారు.సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపి ధైర్య సాహసాలు ఎనలేనివి అని గుర్తు చేశారు. ప్రతి ఏడాది ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ పోరాట యోధులను ప్రభుత్వం సమున్నతి రీతిలో స్మరించుకుంటుంది. సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

## జీ20 సమావేశాలకు స్కోల్జ్.. తన కంటికి ఐప్యాచ్ హాజరయిన జర్మనీ ఛాన్సలర్



న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కల్జ్ ఢిల్లీలో జరుగుతున్న జీ20 సమావేశాలకు హాజరయ్యారు. భారత మండపంలో ఉన్న కోణార్క్ వీల్ వద్ద ఇవాళ ఆయనకు ప్రధాని మోదీ షేక్ హ్యాండ్ ఇచ్చి స్వాగతం పలికారు. ఆ సమయంలో స్కల్జ్.. తన కంటికి ఐప్యాచ్ ధరించి ఉన్నారు. సాధారణంగా కంటి ఆపరేషన్ చేయించుకున్న వాళు ధరించే నల్ల రంగు ప్యాచ్‌ను స్కల్జ్ తన కంటికి ధరించారు. అయితే దీనిపై ఆ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. 65 ఏళ్ల ఛాన్సలర్ గత వారం జాగింగ్ చేస్తూ గాయపడినట్లు ప్రతినిధి తెలిపారు. దీని వల్ల ఆయన కుడి కన్ను దెబ్బతిన్నది.స్వల్ప స్థాయిలో ఆయన కంటికి గాయాలయ్యాయని, మరికొన్ని రోజుల పాటు స్కల్జ్ ఆ బ్లాక్ కలర్ ఐ ప్యాచ్ ధరించాల్సి ఉంటుందని ప్రతినిధి తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ప్రతి రోజూ జాగింగ్ చేసే అలవాటు ఛాన్సలర్ స్కల్జ్‌కు ఉన్నట్లు ప్రతినిధి స్టీఫెన్ హెబిస్ట్రెయిట్ తెలిపారు.

## మొరాకో ను కుదిపేసిన శక్తివంతమైన భూకంపం

**–భూకంపం ధాటికి 600 మందికి పైగా మృతి**

మొరాకో సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మొరాకోలోని మర్రకేష్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తులో భారీగా ప్రాణ నష్టం సంభవించింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకూ భూకంపం ధాటికి 600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.ఈ భూకంపం కారణంగా ఇప్పటి వరకూ 632 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ ఇంటీరియర్ మంత్రి వెల్లడించారు. సుమారు 329 మంది గాయాలపాలైనట్లు చెప్పారు. క్షతగాత్రులను స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 51 మంది పరిస్థితి క్రిటికల్‌గా ఉన్నట్లు వెల్లడించారు.కాగా, మర్రకేష్‌కు 71 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూ అంతర్భాగంలో 18.5 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని తెలిపింది. ఆల్ హౌజ్, మర్రకేష్, క్వార్జజేట్, అజిలాల్ సహా పలు ప్రావిన్సుల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. శతాబ్దకాలంలో ఉత్తరాఫ్రికా ఈ స్థాయి భూకంపాన్ని ఇప్పటి వరకూ చవిచూడలేదని యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మరోవైపు భూకంపం తీవ్రత ఎక్కువగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## ప్రజాకవి కాళోజీ సేవలు వెలకట్టలేనివి : మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, సెప్టెంబర్ 9:తెలంగాణ ఉద్యమానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు వెలకట్టలేనివని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా హైదరాబాదులోని మంత్రుల నివాసంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

లఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పరీక్షలో తెలంగాణ పోలీసుల ప్రతిభ.. ఏఎస్ఐలను సన్మానించిన డీజీపీ



హైదరాబాద్, సెప్టెంబర్ 9:జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులు మరోసారి తమ ప్రతిభను చాటారు. న్యూఢిల్లీలో ఎన్‌సీఆర్‌బీ, ఎంహెచ్‌ఏ ఆధ్వర్యంలో ఫింగర్ ప్రింట్ నిపుణుల కోసం జాతీయ స్థాయిలో పరీక్షలను నిర్వహించింది . ఈ పరీక్షల్లో టాప్ టెన్ ర్యాంకుల్లో తెలంగాణకు చెందిన 24 మంది ఏఎస్ఐలు తమ ప్రతిభను చాటారు.

ఈ సందర్భంగా శనివారం వారిని డీజీపీ అంజనీ కుమార్ సన్మానించి అభినందించారు. 24 మంది ఏఎస్ఐలు నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు గర్వించేలా తమ ప్రతిభను చాటడం హర్షనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీసులు శాంతి భద్రతలు, ఆధునిక టెక్నాలజీతో నేరాల అదుపు తదితర అంశాల్లో అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

ఇటీవల టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్ పోటీల్లోనూ తెలంగాణ పోలీసులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని అన్నారు. వేలిముద్ర నిపుణులు తమ విధి నిర్వహణలో ఎప్పటికప్పుడే నైపుణ్యాలను నేర్చుకొని పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. సీఐడీ ఏడీజీపీ మహేశ్ భగవత్ డీజీపీ అంజనీకుమార్ నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్లే పోలీసు శాఖకు గౌరవం దక్కుతుందని వెల్లడించారు.

# సజ్జల అబద్ధాలాడుతున్నాడు - ధూళిపాళ్ల నరేంద్రకుమార్

అమరావతి, సెప్టెంబర్ 9:స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై జగన్ రెడ్డి తరుపున పనిచేసే వసూల్ రాజా సజ్జల రామకృష్ణారెడ్డి నిస్సిగ్గుగా అబద్ధాలాడుతున్నాడని, 2013లో గుజరాత్ లో ఆ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పుడు ఆ రాష్ట్రప్రభుత్వం, సిమెన్స్ ఇండస్ట్రీస్ సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్ టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లు త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్నాయని, అలానే ఝార్ఖండ్, తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వాలు కూడా అదేవిధమైన ఒప్పందాలు చేసుకున్నాకే టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో అమలుచేసేందుకు సిద్ధమైందని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మధ్యాహ్నం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా మీకోసం..!

" వసూల్ రాజా సజ్జల స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమల్లో భాగంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలపై వక్రభాష్యాలు చెబుతున్నాడు. సీమెన్స్ సాఫ్ట్ వేర్ ఇండియా సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంతో తమ కు సంబంధంలేదని సజ్జల చెప్పడం హాస్యాస్పదం. సీమెన్స్ సంస్థ కు ఒప్పందంతో సంబంధం లేనప్పుడు, ఏపీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం తాలూకా సొమ్ముని ఎందుకు సదరు సంస్థ జమాఖర్చుల్లో చూపిందో సజ్జల చెప్పాలి. ఒప్పందం ద్వారా వచ్చిన డబ్బుని సంస్థ లాభాల్లో చూపినవారు, ఒప్పందంతో తమకు సంబంధంలేదని సదరు సంస్థ చెప్పడం వెనకున్న కుట్రను అర్థంచేసుకోలేని వారెవరూ లేరని సజ్జల తెలుసుకుంటే మంచిది.

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ద్వారా శిక్షణ పొందిన 2,14,000 మంది యువతను అడిగితే ప్రాజెక్ట్ కోసం కేటాయించిన రూ.370కోట్లు ఎటుపోయాయో సజ్జలకు బోధపడుతుంది జగన్ రెడ్డి సర్కార్ సీమెన్స్ సంస్థ యాజమాన్యాన్ని భయపెట్టి, వారినుంచి ఒప్పందం తో తమకు సంబంధంలేదన్నట్టు రాయించి తప్పుడు అఫిడవిట్ తీసుకొచ్చిందనేది పచ్చినిజం. సజ్జల చెబుతున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ యోగేష్ గుప్తా అనే వ్యక్తి, ఏపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా చేసుకున్న త్రైపాక్షిక ఒప్పందంలో భాగస్వామికాడు. అతనికి ఒప్పందానికి ఎలాంటి సంబంధంలేదు. డేటా ఎంట్రీ ఆపరేటర్ను బెదిరించి, వారితో చంద్రబాబు పేరు చెప్పించినంత మాత్రాన టీడీపీ అధినేత తప్పుచేసినట్టు కాదు. సీమెన్స్ ఇండియా, డిజైన్ టెక్ సంస్థ సహా, ఒప్పందంలోని వివరాలు. వ్యక్తులు తనకు తెలియదని అదే యోగేశ్ గుప్తా ఈడీ విచారించిన పీ.ఎం.ఎల్.ఏ కేసులో సెక్షన్ ? 56 కింద వాంగ్మూలం ఇచ్చింది వాస్తవం. ఈ విషయం వసూల్ రాజా సజ్జల ఎందుకు చెప్పడు? రూ.370 కోట్లు ఎటోపోయాయంటున్న సజ్జల మాటలు అతని అజ్ఞానాన్ని , అసమర్థతను సూచిస్తున్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కోసం టీడీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టిన రూ.370కోట్లు ఎటుపోయాయో సదరు ప్రాజెక్ట్ ద్వారా శిక్షణ పొందిన 2,14,000 మంది యువతను అడిగితే వారే సమాధానం చెబుతారు. శిక్షణార్థుల వద్దకెళ్లి చంద్రబాబు తప్పుచేశాడు..మీరు ఆ తప్పులో భాగస్వాములని చెప్పే ధైర్యం సజ్జలకు, అతని ప్రభుత్వానికి ఉందా

చంద్రబాబుకు చూపించని పత్రాలు, వాటిలోని సమాచారం బ్లూమీడియా, అవినీతిమీడియాలో ఎలా వస్తుందో సజ్జల చెప్పాలి

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఏజెన్సీకి, ఒప్పందం చేసుకున్న అప్పటి టీడీపీ ప్రభుత్వానికి సంబంధంలేకపోతే, సిట్ అధిపతిగా ఉన్న రఘురామిరెడ్డి మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడానికి వెళ్లాడో సజ్జల చెప్పాలి. ప్రతి కేసులో ఆయనే వెళ్తున్నాడా.. రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యే కేసుల అరెస్టుల కోసం స్వయంగా డీజీపీనే వెళ్తున్నాడా? ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో కారణంచెప్పి సంబంధిత పత్రాలు చూపమని చంద్రబాబు అడిగితే, ఆయనకు ఇవ్వని పత్రాల సమాచారం జగన్ రెడ్డికి వంత పాడే బ్లూమీడియాలో ఎలా వస్తోందో కూడా సజ్జల సమాధానం చెప్పాలి. సీఐడీ, సిట్ వద్ద ఉండాల్సిన సమాచారం బ్లూమీడియా, అవినీతి మీడియాకు ఎలా వెళ్లింది? జీఎస్టీ కేసుని ఉదహరించిన సజ్జల, వైసీపీ ఎంపీలు, వారికి చెందిన సంస్థలు చేసిన తప్పుడు జీఎస్టీ క్లెయిమ్ ల గురించి ఎందుకు మాట్లాడడు? స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా జరిగిన ఒప్పందంలో ఉన్న కంపెనీలకు, సజ్జల చెబుతున్న జీఎస్టీ కేసుకు ఎలాంటి సంబంధంలేదు? సంబంధంలేని సంస్థలకు చెందిన జీఎస్టీ కేసుని వసూల్ రాజా అతి తెలివితో చంద్రబాబుకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నాడు.

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలుపై టీడీపీప్రభుత్వం వేసిన కమిటీల్లోని అధికారుల్ని ఏపీ సీఐడీ, సిట్ లు ఎందుకు విచారించలేదో సజ్జల చెప్పాలి.. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలు, సాధాసాధ్యాలు పరిశీలించమని అప్పటి టీడీపీ ప్రభుత్వం కొందరు అధికారులతో రెండు కమిటీలు వేసింది. ఆయా కమిటీల్లోని అధికారుల్ని విచారించకుండా, వారిపై చర్యలు తీసుకోకుండా కేవలం చంద్రబాబు ఒక్కడిదే తప్పని జగన్ సర్కారు ఎలా నిర్ణయిస్తుందో, చంద్రబాబు తప్పుచేశాడని వసూల్ రాజా సజ్జల ఎలా చెబుతున్నాడో స్పష్టం చేయాలి. సీఐడీ ఈ కేసులో కొన్ని సంస్థల ఆస్తులు, ఖాతాలు సీజ్ చేస్తే, హైకోర్టుసహా కింది కోర్టులు సదరు ఖాతాలు, ఆస్తుల్ని వదిలేయా లని చెప్పింది నిజంకాదా? సుప్రీంకోర్టు కూడా కిందికోర్టుల ఆదేశాలను సమర్థించింది నిజంకాదా? సీఐడీ సీజ్ చేసిన డిజైన్ టెక్ ఖాతాల్లో దేశస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీ నేషనల్ కంపెనీలు, దేశరక్షణలో భాగస్వామ్యంగా ఉన్న కంపెనీలు రకరకాల వ్యాపారాలు చేసిన సొమ్ము అని నిర్ధారణ అయ్యాకే న్యాయస్థానాలు ఖాతాల ల సీజ్ ను తప్పుపట్టాయి. ఇవన్నీ తెలిసి కావాలనే సజ్జల టీడీపీపై, చంద్రబాబుపై నిస్సిగ్గుగా బురదజల్లుడు కార్యక్రమాలు కొనసాగిస్తున్నాడు.

జగన్ రెడ్డిలానే చంద్రబాబు కూడా అవినీతిపరుడని సజ్జలకు అనిపిస్తున్నట్టు ఉంది. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు, తప్పులు, నేరాలుఘోరాలు చేసే సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ రెడ్డి.. చంద్రబాబు తప్పు చేశాడంటున్నారు. వసూల్ రాజా అవాస్తవాలు, అసత్యాలతో ప్రజల్ని మభ్యపెట్టడానికే మీడియాముందుకొచ్చి తప్పుడు ప్రచారం చేశాడు. కేవలం ప్రజల దృష్టిని మళ్లించడానికి, చంద్రబాబు..లోకేశ్ లకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే దొంగప్రభుత్వం టీడీపీ అధినేతను అరెస్ట్ చేసింది. ఆధారాలు అన్నీ ఉన్నప్పుడు అవిచూపించి, చంద్రబాబుకి ఒక నోటీసు ఇచ్చి ఉంటే, ఆయనే కోర్టులకు సమాధానం చెప్పుకునేవారు. అది చేయకుండా హడావిడిగా ఆయనుండే ప్రాంతానికి వెళ్లి, అర్థరాత్రి అరెస్ట్ పేరుతో డ్రామాలు ఎందుకు నడిపారో సజ్జల చెప్పాలి. డీఐజీ రఘురామిరెడ్డి రాష్ట్ర పోలీస్ అధికారి కాదు.. ముమ్మాటికీ జగన్ రెడ్డి చెంచానే. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీప్రభుత్వం విచారించిన సుమన్ బోస్ ఇప్పటికీ దేశంలోనే ఉన్నారు. ఆయనతోపాటు అరెస్ట్ కాబడి, వైసీపీ ప్రభుత్వ తప్పు డు కేసుల

# నీచ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీ

## –మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే

న్యూ డిల్లీ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత్ అధ్యక్షతన దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం రాత్రి డిన్నర్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ విందుకు దేశంలోని అన్ని పార్టీల నేతలు, రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు వెళ్లాయి. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డీ దేవగౌడలకు కూడా ఆహ్వానం అందించింది. అయితే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కు మాత్రం ఇప్పటి వరకూ ఆహ్వానం అందలేదు. దీనిపై కాంగ్రెస్ సహా విపక్షాలు మండిపడుతున్నాయి.తాజాగా ఈ అంశంపై ఖర్గే మౌనం వీడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు చేయకూడదంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రత్యక్ష దాడికి దిగారు. ఢిల్లీలో నేడు జరిగే జీ20 విందుకు ఆహ్వానం అందకపోవడంపై ఖర్గే మాట్లాడుతూ.. 'నేను ఇప్పటికే దీనిపై స్పందించాను. మా పార్టీ స్పందించింది. ఇలా చేయడం మంచి పద్ధతి కాదు. వారు (బీజేపీ) ఇలాంటి నీచ రాజకీయాలు చేయకూడదు' అని వ్యాఖ్యానించారు.కాగా, ఈ విందుకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులకు కూడా ఆహ్వానం వెళ్లింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు కూడా ఆహ్వానం వెళ్లినట్లు తెలుస్తోంది. బీహార్ సీఎం నితీశ్ కుమార్‌తో పాటు ఇండియా కూటమిలో ఉన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ సింగ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లకు ఆహ్వానం అందించింది. వీరిలో కొందరు నేతలు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. కాగా, దేవగౌడకు ఆహ్వానం అందినప్పటికీ ఆయన విందుకు దూరంగా ఉండనున్నారు. అనారోగ్య కారణాల వల్ల విందుకు హాజరుకావడం లేదని ఆయనే ట్విట్టర్ ద్వారా స్వయంగా వెల్లడించారు.

# సాయినాధుని సేవలో మంత్రి జగదీష్ రెడ్డి



అమరావతి, సెప్టెంబర్ 9: చింతపల్లి మండల కేంద్రంలో అపర శిరిడిగా విరాజిల్లుతూ, భక్తుల సహాయ సహకారాలతో దినదినాభివృద్ధి చెందుతున్న సాయి సన్నిధి (సాయి బాబా దేవాలయం) లో నూతనంగా నిర్మించిన సాయికృష్ణ గోకులంను ప్రారంభించడానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్యతిథిగా విచ్చేసి సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ, ఆలయ అర్చకులు వారికి పూర్ణకంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ సాయినాధుని శాలువాతో సత్కరించి సాయినాధుని వస్త్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, మునుగోడు శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు మాజీ శాసనసభ్యులు యాదగిరిరావుతో పాటు ట్రస్టు సభ్యులు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, భక్తులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎమ్మెల్సీలకు కేటీఆర్ కట్టడి.. మూడోసారి ముత్తిరెడ్డికే టికెట్..



జనగామ, సెప్టెంబర్ 9:జనగామ టికెట్ పై మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇద్దరి ఎమ్మెల్సీలను కట్టడి చేసి.. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి అవకాశం ఇవ్వనున్నట్లు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే టికెట్ పై కొద్ది రోజులుగా జనగామపై ఎమ్మెల్సీలు కార్యకర్తలను అయోమ యానికి గురిచేసే విధంగా ప్రయత్నించడంతో శుక్రవారం ఇద్దరు ఎమ్మెల్సీలను హైదరాబాదులో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వారిని కట్టడి చేశారన్నారు.

జనగామ ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్య పడకుండా కలిసికట్టుగా ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చే లక్ష్యంగా ఐక్యమత్యంతో పనిచేద్దామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సిద్ధి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి సంపత్ యాదవ్ దరఖాస్తు

## –తనకు సీటు కేటాయిస్తే బిఆర్ఎస్ ప్రత్యర్థి మంత్రి మల్లారెడ్డి పై విజయం సాధిస్తా

## –ధీమా వ్యక్తం చేసిన గాలి సంపత్ యాదవ్

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మేడ్చల్ నియోజకవర్గం



ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి సంపత్ యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు శనివారం బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తమకి స్థానం కల్పించాలని కోరుతూ పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు అభిమానులతో విచ్చేసి మేడ్చల్ ఎంఎల్ఏ టికెట్ ని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కేంద్ర మంత్రి వర్యులు బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కోరుతూ అభ్యర్థిత్వం కొరకై దరఖాస్తు అందజేశారు.:

అనంతరం గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున జనాభా ప్రాతిపదికన బిఆర్ఎస్ ప్రత్యర్థి మంత్రి మల్లారెడ్డి పై విజయం సాధించడానికి తప్పకుండా మేడ్చల్ టికెట్ ని బిజెపి పార్టీ బీసీలకే కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ అవకాశాన్ని నాకు కల్పిస్తే మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కొరకై శాయ శక్తుల కృషి చేస్తానని వాగ్దానం చేసారు.తప్పకుండా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి మేడ్చల్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేస్తానని దీమా వ్యక్తం చేసారు.నా అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపి ప్రోత్సహించిన మేడ్చల్ జిల్లా బీజేపి కుటుంబ మిత్రులందరికీ హృదయ పూర్వకంగా పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపి కార్యదర్శి పుణ్యరాజు, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యకురాలు సుజాత నాయక్ ,మరియు జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సాహితి గారు,జిల్లా మహిళా మోర్చా సోషల్ మీడియా పద్మావతి గారు, కిసాన్ మోర్చా జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ తోట నరేష్ పటేల్ ,ఓబిసి

మోర్చా జిల్లా ఎగ్జ్ క్యూటివ్ మెంబర్ ముని పుష్పరాజు , కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జ్ క్యూటివ్ మెంబర్ ఎస్.వెంకట్ రెడ్డి , దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపి ఉపాధ్యక్షులు బలరామ్ ఠాకూర్ సింగ్ , దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపి కార్యదర్శి బీలకంటి. దర్మేందర్ ,, దమ్మాయిగూడ కిసాన్ మోర్చా అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి శోభ,, బాలాజీనగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ ,, మాజీ అధ్యక్షులు సురేష్ ,, మరియు బాలాజీనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శెంకర్ పటేల్ ,, దమ్మాయిగూడ ఆదర్శ యువజన యూత్ అధ్యక్షులు మరియు 250 భూత్ :ఒం నిఖిల్, వివిధ కాలనీలా వాసులు,భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనక దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న నారా భువనేశ్వరి..

అమరావతి, సెప్టెంబర్ 9: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలోని కనకదుర్గమ్మ వారిని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి ఆమె సోదరుడు రామకృష్ణతో కలిసి ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ? ఒక బిడ్డకు మనసు బాలేనప్పుడు తల్లిదండ్రులు వద్దకు వెళతారు, అందుకే నా బాధ చెప్పుకోవడానికి అమ్మవారి దగ్గరకు వచ్చానన్నారు.

అమ్మవారిని నేను కోరింది ఒక్కటే.. నా భర్తను రక్షించమని, ఆయనకి మనోధైర్యం ఇవ్వమని కోరాను అని చెప్పారు. చంద్రబాబు తన పోరాటం తన కుటుంబం కోసం కాదు ఏపీ ప్రజల స్వేచ్ఛకోసం అన్నారు. చేయి చేయి కలిపి చంద్రబాబు పోరాటం దిగ్విజయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ పోరాటం చేయాలి.. అది మీ హక్కు అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ అందరి ఆశీస్సులు మా కుటుంబానికి కావాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రి చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. అంతా మోసం.. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఏపీని వదిలేసి ముఖ్యమంత్రి విదేశాలకు తిరుగుతున్నాడు అది మన దౌర్భాగ్యంగా తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని నెంబర్ వన్‌లో నిలుపుదాం, ఇందుకు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భారత్ -ఫ్రాన్స్ ద్వైపాక్షిక నావికాదళ విన్యాసం వరుణ- 2023 - 21వ ఎడిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:భారత్, ఫ్రెంచి నావికాదళాల మధ్య జరుగుతున్న 21వ ఎడిషన్ వరుణ (వరుణ 23) విన్యాసాల రెండవ దశను అరేబియా సముద్రంలో నిర్వహించారు. ఇరు పక్షాలకు చెందిన గైడెడ్ మిస్సైల్ యుద్ధనౌకలు, ట్యాంకర్లు, సముద్ర పహారా విమానాలు, సమగ్ర హెలికాప్టర్లు ఈ విన్యాసాలలో పాలుపంచుకున్నాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ విన్యాసాలలో ఉమ్మడి ఆపరేషన్లు, మార్గంలో ఇంధనం నింపుకోవడం, వివిధ వ్యూహాత్మక ప్రక్రియలు జరిగాయి. తమ యుద్ధపోరాట నైపుణ్యాలను పెంచుకోవడానికి, సానబెట్టుకోవడానికి, పరస్పరచర్యలను మెరుగుపరచుకొని, ఈ ప్రాంతంలో శాంతి, భద్రత, సుస్థిరతను ప్రోత్సహించే తమ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు నావికాదళాలకు చెందిన రెండు యూనిట్లు కృషి చేశాయి. వరుణ–2023 తొలి దశను భారతదేశపు పశ్చిమ సీబోర్డులో 16 నుంచి 20 జనవరి 2023 వరకు జరిగాయి.

భారత ఽ ఫ్రెంచి నావికాదళాల ద్వైపాక్షిక నావికాదళ విన్యాసాలను 1993లో ప్రారంభించారు. ఈ విన్యాసాలకు 2001లో వరుణ అని నామకరణం చేశారు. అప్పటి నుంచి ఇది బలమైన భారత్ - ఫ్రాన్స్ ద్వైపాక్షిక సంబంధాలకు తార్కాణంగా నిలిచింది. గడిచిన కొద్ది ఏళ్ళలో పరిధిని, సంక్లిష్టతను పెంచుకున్న ఈ విన్యాసాలు, పరస్పర ఉత్తమ కార్యాచరణ పద్ధతులను, ప్రక్రియలను పంచుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ విన్యాసాలు సముద్రంలో మంచి వాతావరణం కోసం పరస్పర సహకారాన్ని పెంచేందుకు ఇరు నావికాదళాల మధ్య కార్యాచరణ స్థాయి పరస్పరచర్యకు సౌలభ్యాన్ని కల్పించడమే కాక, సామాన్య ప్రపంచ సముద్ర స్వేచ్ఛను, భద్రతను, సురక్షతను కాపాడేందుకు ఉమ్మడి నిబద్ధతను ఉద్ఘాటిస్తుంది.

# తెలుగులో ఇంగ్లీషు మందులు.. సామాన్యులకు అర్థమయ్యేలా తొలి ప్రయోగం

హైదరాబాద్ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సామాన్యులకు అర్థమయ్యేలా తొలి ప్రయోగం. 337 మందులకు తెలుగు భాషలో పేర్లు. తెలుగు భాష పునర్జీవనానికి సర్కారు యత్నం. ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ. ఇప్పటిదాకా మందులు అంటేనే అంతా ఇంగ్లీష్ మయం. ప్రభుత్వ దావఖానల్లోనే కాదు. ప్రైవేటుగా మందులు అంటేనే అంతా ఇంగ్లీష్ మయం. ప్రభుత్వ దావఖానల్లోనే కాదు, ప్రైవేటుగా కూడా ఏ మందు పేరు తెలుగులో ఉండదు. వైద్య పరంగా మాట్లాడేందుకు కూడా తెలుగు భాషను వినియోగించడం చాలా అరుదుగా కనిపిస్తుంది. ఇలాంటి తరుణంలో రోగులకు, సామాన్య ప్రజానీకానికి సులభంగా అర్థమయ్యే రీతిలో మందుల పేర్లు ఇంగ్లీషుతో పాటు, తెలుగులోనూ ముద్రించి పంపిణీ చేస్తున్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ అడుగు ముందుకు వేసి ఆ శాఖ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రోగులకు ఇచ్చే మందుల పేర్లను తెలుగు ముద్రించడం మొదలుపెట్టారు. ఈ శాఖ మొత్తం 337 మందులను సరఫరా చేస్తుండగా ఇప్పటికీ చాలా వాటిపై తెలుగులో పేర్లు వస్తున్నాయి. సగానికి పైగా మందులకు తెలుగులో పేర్లు అమాక్సిలిన్, సిప్రో ఫ్లాక్సిన్ అనే యాంటీబయోటిక్ మందులు, అట్టెన్లాల్, అమ్లోడిపిన్ బీపీని తగ్గించే మాత్రలు, పాంటాప్రజోర్, రామ్ టిడిన్ అనే గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం కలిగించే మందులు మెటాఫార్మింగ్ అనే షుగర్ నియంత్రించే మందులతో, క్లోరోజూలైడింగ్, నిడజోల్, మెట్రో అల్యూమినియం హైడ్రాక్సైడ్, సాలబుట్టమాల్ అనే పలు వ్యాధులకు వాడే ఎన్నో మందుల పేర్లు నేడు తెలుగులో ప్రచురితమవుతున్నాయి. ప్రభుత్వ దావఖానాలకు ఎక్కువగా గ్రామీణులు, నిరక్షరాశులు పేదలే వస్తుంటారు. మందుల పేర్లు తెలుగులో ముద్రించడం వలన అంతంత మాత్రం చదువుకున్న వారికి కూడా అర్థమవుతుందని , ఏ ఏ సమయాలలో మందులు వేసుకోవాలో అవగాహన కలుగుతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. అది గాక ప్రభుత్వం సరఫరా చేసే ఈ మందులపై తెలుగులో పేర్లు ఉండటం వలన బయట మార్కెట్లో వాటిని విక్రయించే వీలు కాదని డాక్టర్ లిల్లీ మేరి స్పష్టం చేస్తున్నారు. దావఖానకు వెళ్లి ఫార్మసిస్ట్ ఇచ్చే మందులు అంతకుముందు ఆంగ్లంలో ఉండటంతో వారికి ఏ ఏ మందులు ఎప్పుడు వేసుకోవాలి తెలిసేది కాదు. దీంతో వారికి అర్థమయ్యే భాషలో చెప్పాల్సిన బాధ్యత ఫార్మసిస్టపై ఉండేది. ప్రస్తుతం తెలుగులో మందుల పేర్లు ముద్రించడంతో సులువుగా గుర్తుపట్టి సమయానికి మందులు వేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వము ఆంగ్లము తెలుగులో అందులో పేర్లు ముద్రించటంతో పాటు మందుల పేర్లు తెలుగులో నాట్ ఫర్ సేల్ గవర్నమెంట్ సప్లై అనే అక్షరాలు రాసి ఉండటంతో మందులు పక్కదారి పట్టి అవకాశం లేదని డాక్టర్ లిల్లీ మేరి స్పష్టం చేస్తున్నారు.

# చంద్రబాబు ను పోలీసులు అరెస్టు చేసిన తీరు బాధాకరం

## - జేడియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు

గుంటూరు సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్): టిడిపి అధినేత,ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును నుపోలీసులు అరెస్టు చేసిన తీరు బాధాకరమని జేడియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు అన్నారు.తెలుగు రాష్ట్రాల అభ్యున్నతిపైనే దృష్టి సారించిన నిలువెత్తు నాయకుడు చంద్రబాబు అని అలాంటి నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేసి వారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాన్నిఆయన తీవ్రంగా ఖండించారు.చంద్రబాబు అరెస్టు అక్రమం, చట్ట విరుద్ధమని అన్నారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం, దర్యాప్తు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం దర్యాప్తు చేపట్టడానికి గవర్నర్ ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. అవినీతి నిరోధక చట్టంలోని 17ఎ(సి) సెక్షన్ ప్రకారం గవర్నర్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాల్సిందన్నారు.. గవర్నర్ అనుమతి తీసుకోకపోయినా, అరెస్ట్ పత్రాలు చూపించక పోయిన మొత్తం దర్యాప్తు చెల్లుబాటు కాదని తిరుపతి నాయుడు అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి విపక్ష నేతలపై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆధారాలు చూపకుండా అర్ధరాత్రి వేళ ఏపీలో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు పట్ల ప్రభుత్వ తీరు దుర్మార్గంగా ఉందన్నారు. ఏ తప్పుచేయని నాయకులపై కూడా హత్య కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అర్ధరాత్రి సమయంలో నోటీసులు ఇవ్వడం... అరెస్టు చేయడం ఏమిటి? అని ప్రశ్నించారు. బాబు పారిపోయే మనిషి కాదన్నారు. విచారణకు పిలవకుండా డైరెక్ట్‌గా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. తండ్రిని చూడడానికి వెళ్తోతున్న లోకేశ్‌ను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువు కుంటలో పడి వ్యక్తి మృతి

కీసర, సెప్టెంబర్ 9: మేడ్చల్ జిల్లా, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు చెరువు కుంటలో పడి బత్తుల సురేష్ (42) మృతిచెందాడు. వృత్తిరీత్యా కాటికాపరిగా జీవనం సాగిస్తున్న సురేష్ తాగిన మైకంలో నాగారంలోని దాయర కుంటలో పడి మృతిచెందాడు. తెల్లవారుజామున మృతదేహం నీటిలో పైకి తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కెసిఆర్, హరీష్ రావు గార్ల నిర్ణయం ప్రశంసనీయం - డాక్టర్ లిల్లీ మేరి

మాతృభాషలో మృత భాషలవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గార్ల తెలుగు భాషాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. ప్రభుత్వంలో కీలక శాఖ అయినా వైద్య ఆరోగ్య శాఖలో తెలుగులో మందుల పేర్లు ముద్రించడం అందరికీ ప్రయోజనమే. అలాగే డాక్టర్లు కూడా తెలుగులోనే మందులు చీటీలు రాసే సమయం రావాలి. దేశభాషలందు తెలుగు లెస్స అనే నానుడి నిజం కావాలని ఆశిస్తున్నా అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

# జీడి తోటల్లో మూడు ఎలుగుబంట్ల సంచారం..

అమరావతి, సెప్టెంబర్ 9:శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని వెంకటాపురం గ్రామ పరిసరాల్లోని జీడి తోటల్లో మూడు బల్లుకాలు(ఎలుగు బంట్లు) సంచరిస్తున్నాయి. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం వెంకటాపురం గ్రామానికి చెందిన కొందరికి ఎలుగు బంట్లు కనిపించ డంతో దూరం నుండి ఒక ఎలుగు బంటి ఫోటోను సెల్ ఫోన్ లో చిత్రీకరించారు.ఒక తల్లి ఎలుగు బంటి, రెండు పిల్ల ఎలుగు బంట్లు వెంకటాపురం తోటల్లో, గ్రామ సమీపంలో సంచరిస్తుండడంతో గ్రామస్తులు బయటకు రావడానికి భయపడుతున్నారు.

# ఎరుకుల మహిళల రణబేరి సమావేశం

మహబూబాబాద్,సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): తొర్రూర్ లో జరిగే ఎరుకల హక్కుల సాధనకై జిల్లా స్థాయి ఎరుకుల మహిళల రణబేరి సమావేశానికి పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ దగ్గర మండల ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో మండలం నుండి బయలుదేరుతున్న వాహనాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎరుకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూతటి రమేష్ ప్రారంభించారు. తరువాత మాట్లాడుతూ ఎరుకల సంఘం యొక్క హక్కులు, సమస్యలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లి నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి రేణుక, మండల ఎరుకుల సంఘం అధ్యక్షులు జంపయ్య, ఎరుకుల మహిళ అధ్యక్షురాలు అనూష,వార్డు సభ్యులు ఎదునూరి సమ్మయ్య, నాయకులు మహంకాళి యాకయ్య,ఎరుకుల సంఘం నాయకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై విరుచుకుపడ్డ డి ఎమ్మెల్యే మంతెన



అమరావతి, సెప్టెంబర్ 9:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కుట్రలపై ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు భీమవరంలోని తన నివాసంలో 24 గంటల పాటు నిరసన దీక్షకు శనివారం కూర్చున్నారు. తనను బయటకు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నా న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ? వైసిపి అంతటి దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఏదీ లేదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో ఏదో కుట్ర జరిగిందంటూ క్రియేట్ చేసి చంద్రబాబును ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

2020 సంవత్సరంలో ఇదే కంపెనీకి ఈ ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. న్యాయస్థానాలు ఒకలా సూచనలు చేస్తుంటే, జగన్ చట్టం మరోలా రాష్ట్రంలో వ్యవహరిస్తుందన్నారు. జగన్ ఆదేశాలకు అనుగుణంగానే పోలీసు వ్యవస్థలు పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఏదైనా తప్పు జరిగి ఉంటే నోటీసు ఇవ్వాలా, ఎంక్వైరీ పిలిపించుకోవాలా, తప్పు ఉందని నిర్ధారణ జరిగితే అరెస్ట్ చేయాలా అని రామరాజు అన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని జగన్ కు హెచ్చరిక చేస్తున్నానని, రాబోవు రోజుల్లో అన్ని అనుభవిస్తారని జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును విడుదల చేయకపోతే నిరసన కార్యక్రమాలను పెంచుతామన్నారు. భీమవరంలోని లోకేష్ పాదయాత్రలో కూడా ఉద్దేశపూర్వకంగా హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్ ప్రభుత్వం రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు విఘాతం

**-ప్రభుత్వం వ్యవహరిస్తున్నతీరు పై జనసేనాని పవన్ కల్యాణ్ విమర్శలు**

విజయవాడ సెప్టెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని జనసేనాని పవన్ కల్యాణ్ విమర్శించారు. వైసీపీ వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును ఖండించారు. ప్రాథమిక ఆధారాలు చూపకుండా అర్ధరాత్రి వేళ ఏపీలో అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. గతంలో విశాఖపట్నంలో కూడా తమపట్ల ఇదే విధంగా ప్రవర్తించారని ఆరోపించారు. టీడీపీ నాయకులు ఇండ్ల నుంచి బయటకు రాకూడదంటే ఎలా అని ప్రశ్నించారు.వైసీపీ నాయకుల అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. చంద్రబాబుకు మద్దతుగా టీడీపీ నేతలు నిరసనలు చేయడం తప్పా అన్నారు. చంద్రబాబు అరెస్టు కచ్చితంగా రాజకీయ కక్ష సాధింపేనని విమర్శించారు. చంద్రబాబు పట్ల ప్రభుత్వ తీరు దుర్మార్గంగా ఉందన్నారు. ఏ తప్పుచేయని నాయకులపై కూడా హత్య కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఏపీ సీఐడీ పోలీసులు శనివారం ఉదయం నంద్యాలలో అదుపులోకి తీసుకున్నారు. ఆయనను రోడ్డు మార్గంలో విజయవాడకు తరలించారు.

# రైల్వే గేట్ ను వెంటనే తెరిపించాలి.. దక్షిణ మధ్య రైల్వే జీఎంకి వినతిపత్రం



నిజామాబాద్, సెప్టెంబర్ 9: నిజామాబాద్ పట్టణంలోని గాంధీగంజ్, శ్రద్ధానంద్ గంజ్ మధ్యలో ఉన్న రైల్వే గేట్ ను వెంటనే తెరిపించాలని రైల్వే గేట్ పరిరక్షణ సమితి అధ్యక్షులు కోనేరు సాయికుమార్, సర్వ సమాజ్ కన్వీనర్ అదే ప్రవీణ్ లు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ ను కోరారు. శనివారం నిజాంబాద్ జిల్లా సందర్శనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ ను రైల్వే పరిరక్షణ సమితి స్థానిక వ్యాపారులు, కూలీలు కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైల్వే గేటు గాంధీ గంజ్ కు శ్రద్ధానంద్ గంజ్ కు.. శివాజీ నగర్ నుండి దుబ్బా వరకు అనుసంధానం చేస్తూ నగర పురపాలక సంఘం ఏర్పడిన మొట్టమొదటి యాక్షన్ ప్లాన్, మాస్టర్ ప్లాన్ ఉన్న ఏకైక రైల్వే గేటు ఇది అని తెలిపారు.

ఈ రైల్వే గేటు గుండా నిత్యం వేలాది మంది పాదాచారులు, వాహన దారులు నిత్యం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ఈ రేల్వే గేటు ద్వారానే ప్రయాణాలు సాగిస్తుంటారన్నారు. ఒక నాడు ఒక లక్ష చిల్లర ఉన్నటువంటి పట్టణ జనాభా నేడు నాలుగున్నర నుండి దాదాపు ఐదు లక్షలకు చేరిందని తెలిపారు. ఈ రైల్వే గేటుకు ఇరువైపులా గాంధీగంజ్, శ్రద్ధానంద్ గంజ్ లు కలవన్నారు. ఈ గంజ్ లోకి ప్రతి రోజు ఉమ్మడి జిల్లాలో మారుమూల గ్రామాల నుండే కాకుండా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల నుండి ఇదే రైల్వే గేటు నుండి వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొన్నారు. ఈ రైల్వే గేటుకు ఇరువైపులా వందలాది మంది వ్యాపారులు, దుకాణదారులు ఫుట్పాత్ వ్యాపారులు, సినిమా థియేటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇదే కాకుండా ఈ గేటుకు ఒక వైపు నిజామాబాద్ పట్టణంలో రిటైల్ కూరగాయల దుకాణాలు.. మరొక వైపు ఇవే కూరగాయల హోల్ సేల్ కూరగాయల మార్కెట్ గేటు కు అటువైపున శ్రద్ధానంద్ గంజ్లో జరుగుతుందన్నారు.

అంతేగాకుండా నిత్యం నిజామాబాద్ పట్టణంలో ఉన్నటువంటి ఏకైక సార్వజనిక్ గణేష్ మందిరం ఈ రైల్వే గేటుకు ప్రక్కనే ఉంది. ఈ ఆలయానికి వచ్చు వందలాది భక్తులు ఈ గేటు గుండా వచ్చి దర్శనం చేసుకుంటారని? తరతరాలుగా ప్రతి సంవత్సరం వినాయక నిమజ్జనం (శోభాయాత్ర) దుబ్బా నుండి ప్రారం భమై ఇదే రైల్వే గేటు నుండి వినాయక్ నగర్ కు చేరుతుందన్నారు. ప్రతిసంవత్సరం ఆషాడంలో జరిగే ఊరపండుగ (గ్రామ దేవతల ఊరేగింపు) ఖిల్లా నుండి ప్రారంభమై పెద్దమ్మతల్లి విగ్రహాన్ని దుబ్బా వరకు ఇదే రైల్వే గేటు గుండా ప్రజలు భక్తి శ్రద్ధలతో రోడ్డుకి ఇరువైపుల నిలబడి దేవతలకు మొక్కులను చెల్లించుకొని ఈ రైల్వే గేటు మార్గం ద్వారానే వెళ్తారన్నారు. అంతేగాకుండా ఈ రైల్వే గేటుకు ఇరువైపులా ప్రైమరీ స్కూల్, ఇంటర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ప్రభుత్వ గిరిరాజ్ కాలేజీ, హరిచరణ్ డిగ్రీ కాలేజ్ కు వెళ్ళడానికి ఈ రైల్వే గుండానే విద్యార్థులు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారనీ తెలిపారు.

ఇంతటి ప్రాధాన్యం ఉన్న దాదాపు శతాబ్ది సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ రైల్వే గేటును మూసి ఉంచడం వలన ఇరువైపులా ఉన్నటువంటి భక్తులు, ప్రజానీకం, కాలనీ వాసులు, వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనీ వాపోయారు.. వ్యాపారులకు వ్యాపారం లేక వారి ఇల్లు గడవడం కష్టంగా ఉన్నది. ముఖ్యంగా తోపుడు బండ్లు, రిక్షా పుల్లర్స్, రోజ్ గార్ కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి మూసివేసి ఉంచిన రైల్వే గేటును వెంటనే తెరిపించి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూలీలు వ్యాపారులు రైల్వే గేట్ పరిరక్షణ సమితి నాయకులు, బుస్సాపూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకుల మహిళల రణబేరి సమావేశం



మహబూబాబాద్, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): తొర్రూర్ లో జరిగే ఎరుకల హక్కుల సాధనకై జిల్లా స్థాయి ఎరుకుల మహిళల రణబేరి సమావేశానికి పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ దగ్గర మండల ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో మండలం నుండి బయలుదేరుతున్న వాహనాలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎరుకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూతటి రమేష్ ప్రారంభించారు. తరువాత మాట్లాడుతూ ఎరుకల సంఘం యొక్క హక్కులు, సమస్యలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లి నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి రేణుక, మండల ఎరుకుల సంఘం అధ్యక్షులు జంపయ్య, ఎరుకుల మహిళ అధ్యక్షురాలు అనూష,వార్డు సభ్యులు ఎదునూరి సమ్మయ్య, నాయకులు మహంకాళి యాకయ్య,ఎరుకుల సంఘం నాయకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ పై ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్

**-తనను గానీ, గవర్నర్ కార్యాలయంలో గానీ సీఐడీ**

**-చంద్రబాబును అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి**

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 9 మ(ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మాట వరసకైనా సమాచారం ఇవ్వకపోవడంపై గవర్నర్ అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. స్కిల్ డెవలప్మెంట్ కేసులోచంద్రబాబును అరెస్ట్ చేసేందుకు గవర్నర్‌ని గానీ, గవర్నర్ కార్యాలయంలో గానీ సీఐడి అధికారులు సంప్రదించలేదు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును అరెస్టు చేయాలంటే అవినీతి నిరోధక చట్టం కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. 2018లో చేసిన చట్ట సవరణ తర్వాత గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిందే. కానీ, ప్రస్తుత గవర్నర్, 2021లో కేసు నమోదు చేసినప్పుడు ఉన్న గవర్నర్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సమాచారం. ఈ రోజు చంద్రబాబును అరెస్టు చేసిన వ్యవహారం కూడా గవర్నర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే గవర్నర్ తెలుసుకున్నారని వర్గాలు పేర్కొన్నాయి

# మెదక్ జిల్లాలో తన ఓటును నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**-ఒకటి అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిపోయే యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి.**

**- ఓటర్ ముసాయిదా ప్రకారం గ్రామస్తులు తన ఓటును చెక్ చేసుకోవాలి.**

మెదక్, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి ): ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం ఔరంగాబాద్ వార్డు నెంబర్ వన్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 211 పరిధి లో తన ఓటును నమోదు చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం తన ఛాంబర్ లో ఓటర్ నమోదు ఫారం నింపి ఏ ఈ ఆర్ వో బి ఎల్ ఓ లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని 18- 19 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదుకు ఆన్లైన్, ఆఫ్ లైన్, హెల్ప్ లైన్ 1950 ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే యువతీ యువకులు కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు .18 సంవత్సరాలు నిండిన తరువాత వారికి ఎపిక్ కార్డు వస్తుందని తెలిపారు. ఈసీఐ ఓటర్ నమోదు కు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని అందులో భాగంగా ఈరోజు శనివారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డిపిఎం ఎపిఎం, బిఎల్ఓ ఎస్ఎస్సి గ్రూపులు మహిళలు సర్పంచ్లు గ్రామస్థాయి పెద్దల ,తో చునవ్ పాఠశాల కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, బిఎల్వల్ వద్ద ఉన్న ఓటర్ ముసాయిదా ప్రకారం గ్రామస్తులు తన ఓటు చెక్ చేసుకోవాలని ముసాయిదాలో తన పేరు లేకపోతే బిఎల్ఓ వద్ద ఉన్న ఫారం 6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసి అక్కడికక్కడే బి ఎల్ ఓ కి అందజేయాలని అన్నారు. మహిళా ఓటర్లు ,పిడబ్ల్యుడి ఓటర్లు, ఎస్సీ ,ఎస్టీ ,థర్డ్ జెండర్ ఓటర్లు ను కచ్చితంగా ఓటర్లు గా నమోదు అయ్యేటట్లు చూడాలని ఏఈఆర్ఓ, బిఎల్ఓ, సూపర్వైజర్లను ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలనే, ఈసీఐ లక్ష్యాన్ని నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ నవీన్, బిఎల్ఓ స్వాతి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఉంది - జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**బాలల హక్కుల రక్షణ ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.**

**పాఠశాలలో విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలి.**

**విద్యార్థులను దండిస్తే కఠిన చర్యలు తప్పవు.**

మెదక్, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి ):బాల్యవివాహాలను బాల కార్మిక వ్యవస్థను పాఠశాల స్థాయి నుంచి నిర్మూలించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్ సి పి సి ఆర్) సమగ్ర శిక్షణ కార్యక్రమం లో ఆర్టీఈ 2009, పాఠశాలలో శరీరక దండన తొలగింపు కార్యక్రమం పై జిల్లా స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ బాల్యవివాహాలను బాల కార్మిక వ్యవస్థను పాఠశాల స్థాయి నుంచి నిర్మూలించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. బాల బాలికల సంక్షేమం కోసం తీసుకువచ్చిన బాలల హక్కుల చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం నెంబర్ దేవయ్య మాట్లాడుతూ బాలలకు పాఠశాలల్లో శారీరక దండన విధించరాదన్నారు విద్యార్థులతో స్నేహపూర్వకంగా వాతావరణంలో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ సి పి సి ఆర్ ప్రధాన శిక్షకులు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేసే సమయాలలో విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు విద్యార్థులకు చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలన్నారు. నైతిక విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు అప్పుడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారుతారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్ , రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ శిక్షకులు లతా మాధురి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, డైట్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

**-టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి**



మహబూబాబాద్, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డిని స్థానిక విశ్రాంతి భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్రనీరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు న్యాయం జరగడంతో పాటు సంక్షేమ పథకాలు అందాయని, ఆనాటి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గుర్తు చేశారు. మీ వెంటే నేను వెన్నంటి ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలు పు కోసం కృషి చేయాలని సూచిం చారు. రాను న్న ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయ డానికి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని, ఎవరికైనా ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని ప్రజల కష్టం ఏమిటో నాకు తెలుసని నా జీవితం పూర్తిగా పాలకుర్తి ప్రజలకు అంకిత మని అన్నారు. అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పనిచేస్తామని, పాలకుర్తి లో మంత్రి ఎర్రబెల్లిని ఓడించడమే తన లక్ష్యమని పేర్కొ న్నారు. పాలకుర్తిలో ఓడిన, గెలిచిన నిత్యం పాలకుర్తి ప్రజల వెంటే ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది అనిల్ గౌడ్, రాకేష్, బైరి సందీప్, మహేష్, సునీల్, అనిల్, సందీప్ రెడ్డి, సిద్ధు, వంశీ, నాగార్జున, డి సందీప్, చంటి, గోపి, కృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# నల్లగొండలో కాంగ్రెస్ పార్టీకి షాక్..ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



నల్గొండ, సెప్టెంబర్ 9: జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. తాజాగా కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ సైదులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా, నిన్న ఒక్క రోజే 200 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా.. నేడు మరో 100 కుటుంబాలు నేడు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భవి ష్యత్ లేదన్నారు. మూడోసారి కూడా కేసీఆరే సీఎం కావడం ఖాయమన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ క లిసిక ట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ మారం వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, సర్పంచ్ జనీకి రాములు, ఎంపీటీసీ బుర్రి యాదవ రెడ్డి,ఉప సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ దాసరి సునిత, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మునగ లింగమూర్తి, దాసరి లింగయ్య, కానుగు యాదగిరి, యూసుఫ్అలీ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మునగ రవీందర్, జూలూరి యాదగిరి, పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు జడ్జి ప్రశాంత్ కుమార్ మిశ్రా



తిరుపతి, సెప్టెంబర్ 9: తిరుమల లోని శ్రీ వేంకటేశ్వర స్వామిని సుప్రీం కోర్టు జడ్జి ప్రశాంత్ కుమార్ మిశ్రా శనివారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాధాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి ముందుగా జడ్జికి స్వాగతం పలికారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టమెంట్లు నిండిపోయి ఏటీజీహెచ్ వరకు భక్తులు క్యూలైన్లో దర్శనం కోసం నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో స్వామివారి దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 68,201 మంది భక్తులు దర్శించుకోగా 31,047 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.3.63 కోట్లు వచ్చిందన్నారు.

# పోచారంలో సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

నిజామాబాద్, సెప్టెంబర్ 9: బాన్సువాడ మండలం పోచారం గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి వెంకట్ దాస్ ప్రభూజి, సదాశివపేట శివానంద ప్రభూజి రావడం జరిగింది. వారు పోచారం రామాలయంలో ప్రవచనం, రామ నామస్మరణ చేయడం జరిగింది. తదుపరి సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డితో బాన్సువాడ పట్టణంలో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం నిర్మాణ స్థలం కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు వినయ్, మామిళ్ల నాగరాజు, శ్రీకృష్ణ భక్త బృందం పాల్గొన్నారు.

# భార్యాభర్తలను కలిపిన లోక్ అదాలత్.. సారీ చెప్పడమే కాదు.. కాళ్లు మొక్కుతానంటూ ఉద్వేగానికి లోనైన భర్త..

జోగులాంబ, సెప్టెంబర్ 9: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో హృదయాలను కదిలించే సంఘటన ఒకటి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల పట్టణం సుంకులమ్మ మెట్టుకు చెందిన డ్రైవర్ గోవింద్‌కు రాజేశ్వరి అనే మహిళతో వివాహమైంది. అయితే గోవిందు తాగిన మైకంలో తరుచూ తన భార్యతో గొడవపడి చేయి చేసుకునేవాడు. విసిగిపోయిన రాజేశ్వరి చివరకు గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కొన్ని రోజుల తరువాత రాజీ కొరకు జాతీయ లోక్ అదాలత్‌కు చేరింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె కుషాతో పాటు జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి అన్నీరోజ్ క్రిస్టియన్, సీనియర్ సివిల్ జడ్జి గంటా కవిత, జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ నాయక్ సమక్షంలో జరిగిన లోక్ అదాలత్ ఈ దంపతులను కలిపి దండలను మార్చుకొనేలా చేసింది. ఈ సందర్భంగా గోవింద్ భావోద్వేగానికి గురయ్యాడు. తాగిన మైకంలో తన భార్యను కొడుతుండడం పొరపాటేనని నిజాయితీగా ఒప్పుకున్నాడు. దీంతో న్యాయమూర్తులు ఆమెకు సారీ చెప్పాలని కోరగా సారీ కాదు? కాళ్లే మొక్కుతానని తన భార్య కాళ్ళకు మొక్కాడు. వాస్తవం చెప్పాలంటే తన తల్లిదండ్రులకు మించి తన భార్య తనను చూసుకుంటుందని ఇక ముందు అలా చేయనని గోవింద్ చెప్పాడు. ఈ సంఘటనతో లోక్ అదాలత్ ఒక్క సారిగా చప్పట్లతో మార్మోగిపోయింది.

# వ్యవసాయ పనిముట్లు తయారు చేయడంలో ఎరుకలి వారి పాత్ర ఎంతో గొప్పది : మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 8:వ్యవసాయ పనిముట్లు తయారు చేయడంలో ఎరుకలి వారి పాత్ర ఎంతో గొప్పదని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కులవృత్తులన్నీ ఒక కుటుంబం నుంచి కులాలు, ఉప కులాలుగా విస్తరించాయన్నారు. కులవృత్తులకు ఆదరణ లేక ఉపాధి కోల్పోయిన దశలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అందరికీ అండగా నిలిచారు. సమైక్య రాష్ట్రంలో 1956లోనే తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం పేరిట సంఘాన్ని ఏర్పాటు చేసిన ఘనత మనది అని తెలిపారు. ఎస్టీల కోసం అనేక గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎరుకల ఆత్మ గౌరవ భవనం కోసం ఎకరా భూమితో పాటు రూ.30 లక్షల నిధులను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ట్యాంక్ బండ్ మీద ఏకలవ్యుడి విగ్రహం, హైదరాబాద్ నగరంలో ఆత్మ గౌరవ భవనం నిర్మాణానికి ఎకరా భూమి, రూ.3.5 కోట్ల నిధులను అందించామని గుర్తు చేశారు. ప్రపంచ చరిత్రలో అనేక పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలకు నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. పోరాటయోధులు, మహనీయులను గుర్తించి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయేలా మహోన్నతమైన స్థానాన్ని తెలంగాణ సర్కారు ఇచ్చిందన్నారు. తెలంగాణ వైతాళికులు, మహనీయుల విగ్రహాలను పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టు వద్ద ఎంతో గొప్పగా ఏర్పాటు చేసుకున్నామని కొనియాడారు. ఎరుకల సంఘం నాయకుడు కుర్రా సత్యనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిది అని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కుతాడి రాములు, రాష్ట్ర ఎరుకల సంఘం గౌరవ అధ్యక్షుడు బాలయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పొన్నకల్ కృష్ణయ్య, జిల్లా అధ్యక్షుడు తిరుమల రాజు, నాయకులు లక్ష్మణ్, రామకృష్ణ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# నేడుఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలను, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో, వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, వైరా పట్టణంలో, కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలాన్ని సందర్శించ నున్నారని తెలిపారు. ఆయా మండలాలు, పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో జరిగే శుభ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొంటారన్నారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి : మంత్రి కొప్పుల



జగిత్యాల, సెప్టెంబర్ 9: దురాగతాన్ని, అన్యాయాన్ని ఎదిరించిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో శనివారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్యాగానికి మారుపేరు చాకలి ఐలమ్మ అని ప్రశంసించారు. ఐలమ్మ త్యాగాలు రాబోయే తరాలకు తెలియ జేయడానికి విగ్రహాలను ఆవిష్కరించు కుంటున్నామని అన్నారు. అన్యాయం ఎవరు చేసినా ఎదిరించాలని పిలుపునిచ్చిన ధీరశాలి చాకలి ఐలమ్మని అన్నారు. మహనీయుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి: డిఎస్పీ రెహమాన్




భద్రాద్రికొత్తగూడెం, సెప్టెంబర్ 9 (నేటినిజం ప్రతినిధి) :జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలందరితో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు. కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంతాలకు గణేష్ ఉత్సవ కమిటీలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసు వారు సూచించే నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దల వద్ద నుండి సలహాలు, సూచనలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూటౌన్ సిఐ రమేష్, త్రీ టౌన్ సిఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మొరాకో భూకంపంలో ప్రాణనష్టంపై ప్రధానమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:మొరాకో భూకంపం ఫలితంగా పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం సంభవించడంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి కష్ట సమయంలో నేపథ్యంలో వీలైనంత మేర చేయూతనిచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆ దేశానికి భరోసా ఇచ్చారు.

''మొరాకోలో భూకంపం సంభవించి పెద్ద ఎత్తున ప్రాణనష్టం కలగడం అత్యంత బాధాకరం. ఈ విషాద సమయంలో ఆ దేశ ప్రజల క్షేమం కోసం దైవాన్ని ప్రార్థిస్తున్నాను. ఈ వైపరీత్యంలో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలుపుతున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల నుంచి గట్టెక్కడంలో అన్ని విధాలా చేయూతనిచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మొరాకో ప్రజలకు హామీ ఇస్తున్నాను'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలోని 2వ వార్డులో పర్యటించిన చింతా ప్రభాకర్



సంగారెడ్డి, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): పట్టణంలోని 2వ వార్డులో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ చేసిన చింతా ప్రభాకర్. తదనంతరం స్కూటీ పై వార్డులో పర్యటించి వార్డు సభ్యుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో పలు వురి నివాసం వెళ్లి' టీ ' తాగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో పలు సమస్యలను ప్రజలు చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. చింత ప్రభాకర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి ,చింత సాయి నాథ్, ఆర్ వెంకటేశ్వర్లు,నర్సింలు, డా.శ్రీహరి,వెంకటేష్ ప్రదీప్, దిలీప్ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సంరక్షణ చట్టం కోసం పోరాడుతా : బోయినపల్లి వినోద్ కుమార్




జమ్మికుంట, సెప్టెంబర్ 9: 'దేశంలో కోట్లాదిమంది ప్రైవేట్ టీచర్లు ఉన్నారు. వీరు చాలీచాలని వేతనాలతో బతుకులను వెళ్లదీసున్నారు. ప్రైవేట్ టీచర్ల సంరక్షణ చట్టం కోసం ఉద్యమిస్తా..ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఒత్తిడి తెస్తా' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి కుమార్ అన్నారు. తాను ఎంపీగా ఉన్న కాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన. ఇప్పుడు వారి అభ్యున్నతి కోసం పోరాటం చేస్తా..హైదరాబాద్ లక్ష మంది టీచర్లతో సమావేశం నిర్వహించి సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలీ, చాలనీ వేతనాలతో జీవనం కొనసాగిస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర సర్కారు అండగా ఉంటుందని చెప్పారు టీచర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో ఉపాధ్యాయలకు అందించిన సాయాన్ని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులకు ఇబ్బందులున్నాయని, వాహనాల ట్యాక్సీ మాఫీ విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్తనాని చెప్పారు.

తెలంగాణ వస్తే చీకటేనని నాటి సీఎం కిరణ్ అన్నారని, 24గంటల విద్యుత్ నిరంతరం అందిస్తున్న విషయాలను వివరించారు. బీజేపీ ఎమ్మెల్యే గ్రామాల్లో కరెంటు ఉండటం లేదనడం హాస్యాస్పదమని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాత్రి పూట రైతులు పొలాల వద్దకు పోతున్నారా? చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఏ విద్యుత్ తీగనైనా ముట్టుకొని చూసి మాట్లాడాలన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా అదనంగా కోటి ఎకరాలకు నీరందుతున్నదని తెలిపారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినా ఈటల అభివృద్ధి చేయలేదని, ఒకే ఒక్క అవకాశం ఇస్తే హుజూరాబాద్ నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని మండలి విప్, బీఆర్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ పాడి కౌశిక్ పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికే పట్టంగట్టాలని, ఎంపీగా వినోద్ ఎమ్మెల్యేగా కౌశిక్ ఉపాధ్యాయులు మద్దతు పలుకాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ పిలుపునిచ్చారు.

# ప్రయోగాత్మకంగా ఇంటినుంచే ఓటు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అమలు!

హైదరాబాద్, సెప్టెంబర్ 9:రాష్ట్రంలో రానున్న అన్ని ఎన్నికల్లో సాంకేతికతకు ఈసీ పెద్దపీట వేయనున్నది. ఇక ప్రయోగాత్మకంగా ఇంటినుంచే ఓటు వేసే వ్యవస్థను పైలెట్‌గా తెరపైకి తెచ్చి అమలు చేయాలని సంకల్పిస్తోంది. తెలంగాణ ఎన్నికల సంఘం(టీఎస్ఈసీ)మదిలో పుట్టిన ఆలోచన అయిన చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ ఆధారిత ఈ-ఓటింగ్ యాప్ మరింత పదునెక్కించనున్నారు. గతంలో ట్రయల్‌గా ప్రారంభించి, ఖమ్మం జిల్లాలో డమ్మీ పోలింగ్ కూడా నిర్వహించారు. ఈ-ఓటింగ్ యాప్ రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), బ్లాక్‌చైన్ సాంకేతికతల సాయంతో రాష్ట్ర ఐటీ శాఖ సహకరించింది. తెలంగాణ ఐటీ శాఖ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఐటీ విభాగం సీడాక్, ముంబై ఐఐటీ, బిలాయ్ ఐఐటీల ప్రొఫెసర్ల సంయుక్త పర్యవేక్షణలో ఈ ఓటింగ్ యాప్ రూపొందింది.

వివిధ ప్రయోగాలు, పరిశీలనల అనంతరం దీనికి తుది రూపునిచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు, పోలింగ్ సిబ్బంది, ఐటీ ఉద్యోగులు తదితరులు పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా వారు ఉన్న చోటి నుంచే ఓటు వేసేలా అత్యాధునిక పరిజ్ఞానంతో ఈ-ఓటింగ్ విధానం రూపుదిద్దుకుంది.

మొబైల్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు దాని ద్వారా ఓటు వేసేందుకు వీలు కలుగనుంది. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి అనేక భద్రతా అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ యాప్‌ను సిద్ధం చేశారు.

కోవిడ్ వంటి మహమ్మారి తలెత్తినపుడు లేదా ఇతరత్రా అత్యవసర పరిస్థితులలో అయినా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి ఈ-ఓటింగ్ విధానం దోహదపడుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ఆధారంగా ఈ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని వల్ల దేశంలో ఎక్కడ ఉన్న వారైనా ఎక్కడి నుంచైనా ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది. సైనికులు, వేర్వేరు ప్రాంతాలలో విధులు నిర్వహించే వారు సహా ఆసక్తి ఉన్న వారెవరైనా ఈ విధానంలో ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది.

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు పోలింగ్ రోజున ఈ యాప్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఓటింగ్‌కు ముందు కూడా రిజిస్ట్రేషన్ వివరాలు నమోదు చేయాలి, రిజిస్ట్రేషన్ సమయంలో తీసుకున్న ఫొటో ఓటు వేసేందుకు ముందు తీసుకున్న ఫొటోలను సరిపోల్చుకున్నాక బ్యాలెట్ పేపర్ డిస్‌ప్లే అవుతుంది. అప్పుడు ఓటు వేయవచ్చు. ఓటు వేసిన వెంటనే ఎవరికి ఓటు వేశారో స్క్రీన్‌పై డిస్‌ప్లే అవుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా ఎక్కడా వ్యక్తుల ప్రమేయం లేకుండా అంతా సాంకేతికతతోనే సాగుతుంది. ఈ ఓట్ విధానంలో వచ్చిన ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తారు.

ఇందులో రెండు ప్రక్రియలుంటాయి, మొదటిది రిజిస్ట్రేషన్, రెండవది ఓటు వేయడం, బ్లాక్ చైన్ టెక్నాలజీ, కృత్రిమమేధ. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన బ్లాక్ చైన్ టెక్నాలజీ, కృత్రిమ మేధను ఉపయోగించినందున అవకతవకలకు ఏ మాత్రం ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీలో వివరాలు మార్చడానికి వీలుండదు. ఫొటోలను సరిపోల్చడానికి కృత్రిమ మేధ సాంకేతికత ఉపయోగపడుతుంది. ఫోన్‌ను హ్యాక్ చేయడానికి వీలులేని సాంకేతికతను ఈ యాప్ రూపకల్పనలో ఉపయోగించారు. ఈ ఓటింగ్ విధానంలో ఓటు వేయడానికి ఒక సారి రిజిస్ట్రేషన్ చేసుకున్నాక పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేందుకు వీలుండదు.




# భారత వాణిజ్య కమిషనర్ గా వినయ్ రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబర్ 9:పలు దేశాలకు భారత వాణిజ్య కమిషనర్ గా డాక్టర్ వినయ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయనకు నియామక ఉత్తర్వులను కేంద్ర ప్రభుత్వం అందజేసింది.

న్యూఢిల్లీలో జరుగుతున్న జీ20 సదస్సులో ఆయనను ప్రధాని నరేంద్ర మోడీ నియమించారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలానికి చెందిన సరికొండ భూమిరెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి న్యూఢిల్లీలో పలు హోదాల్లో కొనసాగుతున్నారు. అక్కడ జరుగుతున్న జీ20 సదస్సులో ఆయన పాల్గొన్నారు.

ఆయన అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బ్రెజిల్, లాటిన్, అమెరికన్ కరేబియన్, దేశాలకు భారత వాణిజ్య కమిషనర్ గా నియమించారు. భారతదేశం నుండి ఆయా దేశాలకు 20రకాల వస్తువులు ఎగుమతులు, దిగుమతులపై పూర్తి అధికారం ఆయనకు ఉంటుందని పేర్కొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలను ఆవిష్కరించిన హైకోర్టు అడ్వకేట్ పల్లా రాజశేఖర్



ఖమ్మం, సెప్టెంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): మాలల ఆత్మీయ సమ్మేళనం ఉదయ్ నగర్ లో సెప్టెంబర్ 15న విజయవంతం చేయాలని ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ పల్లా రాజశేఖర్ కరపత్రాలను ఆవిష్కరించి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 15న రఘునాథపాలెం మండలం ఉదయనగర్ లో జరుగు మాలల ఆత్మీయ సమ్మేళనానికి మాలలందరూ హాజరై విజయవంతం చేయాలని పల్లా రాజశేఖర్ ఖమ్మం జిల్లా మాలలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కామా ప్రభాకర్, టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమల్ల సత్యనారాయణ, టిఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పి.నాగార్జున, ఉదయనగర్ కమిటీ సభ్యులు నిర్వాహకులు గుర్రం మనోజ్, చావలా భాగ్యరాజ్, కర్నే రాములు, యోనా తదితరులు ఉన్నారు.

# వేములవాడ జాతరలో అగ్నిప్రమాదం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సమీపంలోని జాతర గ్రౌండ్‌లో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. జాతర గ్రౌండ్ ఏరియాలో ఉన్న ఆలయానికి చెందిన రెండు లీజు గదుల్లో నిల్వచేసిన కొబ్బరి చిప్పలకు మంటలు అంటుకున్నాయి. దీంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఆరబెట్టిన కొబ్బరి చిప్పలు కావడంతో మంటలు వేగంగా విస్తరించడంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ము కున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియంాలేదని అధికారులు చెప్పారు. అయితే ఈ ప్రమాదం వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని, ఆస్తి నష్టం మాత్రం సంభవించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రిపువ్వాడ



ఖమ్మం, సెప్టెంబర్ 9: (నేట నిజం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో రవాణాశాఖ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించి రూ.35.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

పినపాక నియోజకవర్గం బూర్గంపాడు లో ఆర్ఎం ఎస్ఏ నిధులు రూ.2.70 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు. బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవరణలో డిఎంఎఫ్టి నిధులు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న నూతన భవనం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు శివారు హనుమాన్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రథంగుట్ట అర్బన్ పార్క్ ను ప్రారంభించారు. అనంతరం పార్క్ అవరణంలో మొక్కలు నాటారు. మణుగూరులో ఎస్డిఎఫ్ నిధులు రూ.5కోట్లతో టీఎస్ ఆర్టీసి నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మణుగూరు పురపాలక సంఘం పరిధిలో ఎస్డిఎఫ్ నిధులు రూ.25 కోట్ల తో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కల్యాణ మండపంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మంత్రి పువ్వాడ కామెంట్స్..పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరి ఉన్నాడు..పని చేసే ఎమ్మెల్యే దొరకడం వినపాక నియోజకవర్గ అదృష్టం. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తాడు..నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసు.. సెక్రటేరియట్ లో చూస్తూనే ఉంట. ఆర్టీసి నూతన బస్టాండ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ.5 కోట్లు వెచ్చించడం మంచి విషయం. ప్రజా రవాణా, ప్రజల ఆస్తి..పౌర సేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25కోట్లు కేటాయించడం వారికే సాధ్యమైంది. దండాలు పెట్టుకుంటు..తల నిమురుకుంటు..మెడ వంకర పెట్టి కౌగులిలించుకుంటే జరిగుతదా అభివృద్ధి. నిధుల వేట కోసం రేగా కాంతారావు నిత్యం తిరుగుతారు. అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండటం మీ అదృష్టం.

ఇలాంటి వాళ్ళను గెలిపించుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంను తెచ్చుకోవాలి. కాంగ్రెస్ పార్టీకి బ్యాటరీ ఛార్జింగ్ ఏ ఉండదు. అది ఏనాడో ఎప్పుడో తుప్పుపట్టిపోయింది. మళ్ళీ పని చేయదు. కరోనా సమయంలో మీరేం చేశారు..? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తాం. వేం పనిచేశామని. బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది.. బీఆర్ఎస్ కార్యకర్తలు తమకు తోచిన రీతిలో పని చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చినం..కేసీఆర్ ఇచ్చారు. కొన్ని ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. మీరేం చేశారు..?గోదావరి వరదలు వచ్చాయి..ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణం అంటే ఒక్క ప్రాణం పోకుండా కంటికిరెప్పలా కాపాడుకున్నాం. గోదావరి అటువైపు నేను ..ఇటు వైపు రేగా కాంతారావు వరదల్లో పని చేశాం. మీరేం చేశారు..? ఇక్కడ నిద్రపోయారు చెప్పాలి. అలాంటి వాళ్ళను మనం గెలిపించుకోవాలి. మనకు పని చేసే వారినే మనం గెలిపించుకోవాలి..ముఖ్యమంత్రి కేసీఆర్ మన జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారు. మనం కేసీఆర్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5సీట్లు, ఖమ్మం జిల్లా లోని 5 సీట్లు గెలిపించుకుని కేసీఆర్ కి కనుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈసారి మనం మన పార్టీ నీ గెలిపించుకోవాలని కోరారు.

# యాదాద్రీశుడి సేవలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

యాదాద్రి భువనగిరి , సెప్టెంబర్ 9: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు స్వామి వారి ఆశీర్వచనం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం మాట్లాడుతూ..ముచ్చటగా మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావాలని స్వామివారిని కోరానని తెలిపారు.

స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని.. దీనికోసం అందరి సహకారం తీసుకుంటానని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతి సాధించిం దని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వమే అనుసరించే విధంగా రాష్ట్ర పథకాలు ఉన్నాయని ఆయన కొనియాడారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాలు దేశంలో ఎక్కడా లేవని ఆయన అభిప్రాయపడ్డారు.

# వేములవాడ మైనార్టీ రెసిడెన్స్ స్కూల్ లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు వేములవాడ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అలాగే జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కవి కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు స్పూర్తిని పొందుతూ యువత ముందుకు సాగాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. భాగంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ దేవయ్య, పాఠశాల కోఆర్డినేటర్ నళిని ఉపాధ్యాయులు సతీష్, మారుతి, చోలేశ్వర్, విష్ణు, జలజ, కవిత, గోవి ,ప్రవీణ్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రానున్న పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): రాబోవు గణేష్ చతుర్థి, మిలాద్ ఉల్ నబి పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు శనివారం వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో పట్టణ పరిధిలోని అన్ని గణేష్ మండలి నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించి రాబోవు గణేష్ చతుర్దశి,మిలాద్ ఉన్నభీ పండుగలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూరానున్న పండుగలను అందరము శాంతి యుతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, గణేష్ మండప నిర్వాహకులు ప్రతిమలు ( విగ్రహం ) ఏర్పాటు చేసే ముందు అన్ని రకాల చర్యలు అనగా షెడ్ నిర్మాణం దాని నాణ్యత, కరెంటు సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు ,ప్రజలకు,వాహన దారులకు ఎలాంటి అసౌకర్యంకాకుండ మండపాలు రోడ్ మీద ఏర్పాటు చేయకూడదాని, నిమజ్జనంలో రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగునవి క్షుణ్ణంగా వివరించారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియచేయాలని,ప్రతి మండపం వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని పోలీస్ అధికారులు, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. గణేష్ మండపాల వద్ద భాద్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులదే అని మండపం వద్ద అశాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన మండప నిర్వహులదే పూర్తి బాధ్యత అని వారిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మండపాల్లో గాని,నిమార్జనం రోజున గాని డీజే లకు అనుమతి లేదని ఎలాంటి అనుమతి లేకుండా డీజే లను ఏర్పాటు చేసుకున్నట్లు అయితే వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు.నిమార్జనం రోజున మండప నిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో వండుగ జరుపుకోవాలని కోరారు. రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో పండుగలునిర్వహించుకోవలన్నారు. ఎవరైనా పార్టీ కి నబంధించిన పాటలు పెట్టకూడదని అలా చేసి శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహారించడం జరుగుతుంది అన్నారు. సమావేశంలో డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ లు కరుణాకర్, కృష్ణకుమార్, ఎస్.ఐ లు రమేష్, ప్రశాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# మొరాకోలో శిథిలాల కింద కుప్పలుగా శవాలు.. 1037కు చేరిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9: మొరాకోలోని హై అట్లాస్ పర్వతాల్లో 6.8 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. భూకంపం ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగిస్తున్నా కొద్ది కుప్పలుగా శవాలు బయటపడుతున్నాయి. శనివారం సాయంత్రానికి భూకంప మృతుల సంఖ్య 1037కు చేరింది. అదే సమయంలో క్షతగాత్రుల సంఖ్య కూడా భారీగానే పెరుగుతున్నది. శనివారం సాయంత్రం వరకు గాయపడిన వారి సంఖ్య 1200 దాటింది. క్షతగాతులను స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది.

శుక్రవారం అర్ధరాత్రి మొరాకోలోని మర్రకేష్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొద్ది సేపటికి 4.9 తీవ్రతతో 19 నిమిషాలపాటు పలు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మర్రకేష్‌కు 71 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూ అంతర్భాగంలో 18.5 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని తెలిపింది. అల్ హౌజ్, మర్రకేష్, క్వార్జజేట్, అజిలాల్ సహా పలు ప్రావిన్సుల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. శతాబ్దకాలంలో ఉత్తరాఫ్రికా ఈ స్థాయి భూకంపాన్ని ఇప్పటి వరకూ చవిచూడలేదని యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మరోవైపు భూకంపం తీవ్రత ఎక్కువగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కాగా, భూకంపం ధాటికి ప్రజలు భయంతో వణికిపోయారు. అర్ధరాత్రి కావడంతో గాఢ నిద్రలో ఉన్న వాళ్లు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇళ్లలో నుంచి రోడ్లపైకి పరుగులు పెట్టారు. ఈ క్రమంలోనే మైఖేల్ బైజట్ అనే 43 ఏళ్ల వ్యక్తి కూడా భూకంప సమయంలోని తన భయానక అనుభవాన్ని వెల్లడించాడు. భూకంపం సంభవించినప్పుడు తాను నిద్రలో ఉన్నానని, మంచం ఊగిపోతుండటంతో తనకు మెలుకువ వచ్చిందని, కళ్లు తెరచి చూడగానే మంచం గాల్లో తేలిపోతున్నట్లుగా అనిపించిందని మైఖేల్ తెలిపాడు. ఆ తర్వాత తేరుకుని భూకంపం చోటుచేసుకుందని గ్రహించానని, భయంతో అర్ధ నగ్నంగానే బయటికి పరుగులు తీశానని మైఖేల్ బైజట్ చెప్పాడు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు -ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణుని.. గోపికల వేషాదరణ



కరీంనగర్, సెప్టెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల రిషి ద ప్లే స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రిషి విద్యా సంస్థల చైర్మన్ కామారపుచ్చున్నప్ప జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అబ్బాయిలు కృష్ణుడి వేషధారణలో అమ్మాయిలు గోపికా వేషధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు గోపికలు, గోపాలురుగా బాలురు, రాధా కృష్ణలుగా వేషాధారణలతో నృత్యాలు, జై కృష్ణ నినాదాలతో పాఠశాల పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా చైర్మన్ చెన్నప్ప మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం వలన పిల్లలకు మన ఆచార సంప్రదాయాలను మన సంస్కృతి గురించి తెలుస్తుందన్నారు.

పాఠశాలలో విద్యతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అటలు పాటలు మనం జరుపుకునే అన్ని పండుగల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ కామారపు కౌశల్ అడ్మిన్ రజిత మహిళా టీచర్లు తల్లిదండ్రులు. సిబ్బంది పాల్గొన్నారు...

# భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ కనెక్టివిటీ కారిడార్ ప్రారంభం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింతగా పెంపొందించేందుకు కనెక్టివిటీ కారిడార్‌ను ప్రపంచ నేతలు ప్రారంభించారు. భారత్ అధ్యక్షతన శనివారం ఢిల్లీలో జరిగిన జీ20 (ఉ20 నాబీఎఐబి) శిఖరాగ్ర సమావేశంలో ఈ మేరకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ కనెక్టివిటీ స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక ఏకీకరణకు దోహదపడుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఇది చారిత్రక ఒప్పందమని కొనియాడారు.

కాగా, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ కనెక్టివిటీ కారిడార్ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థిరమైన మౌలిక సదుపాయాల నిర్మాణం, వాటిపై పెట్టుబడులు పెట్టడం, మెరుగైన భవిష్యత్తును సృష్టించడం గొప్ప విషయమని అన్నారు. ఇది చారిత్రక ప్రయోగమని యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అభివర్ణించారు.

మరోవైపు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, జోర్డాన్, ఇజ్రాయెల్‌తో సహా మిడిల్ ఈస్ట్ అంతటా రైల్వేలు, పోర్ట్‌లను భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ కనెక్టివిటీ కారిడార్ కలుపుతుందని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. దీని వల్ల భారత్, ఐరోపా మధ్య వాణిజ్యం 40 శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ముంబై నుంచి సూయజ్ కెనాల్ ద్వారా యూరప్‌కు ప్రయాణించే షిప్పింగ్ కంటైనర్లు భవిష్యత్తులో రైలు మార్గం ద్వారా దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని హైఫాకు, ఆ తర్వాత యూరప్‌కు చేరుతాయని వెల్లడించింది. తద్వారా డబ్బుతోపాటు సమయం ఆదా అవుతాయని అంచనా వేసింది.

# నిశాంత్ రచనలు తెలంగాణకు గర్వకారణం : జూలూరి గౌరీశంకర్



హైదరాబాద్, సెప్టెంబర్ 9: ప్రవాసుల సంఘర్షణలను, అస్తిత్వవేదనను ఆంగ్లంలో అద్భుతంగా కథలుగా మలిచిన నిశాంత్ రచనలు తెలంగాణకు గర్వకారణమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. శనివారం రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిశాంత్ ఇంజమ్ రాసిన ది బెస్ట్ పాజిబుల్ ఎక్స్‌పీరియన్స్ కథల సంపుటిని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దేశాల సంస్కృతి , సామాజిక సంబంధాల మధ్య జరిగే ఘర్షణను రచయిత నిశాంత్ ఇంజమ్ శక్తివంతమైన కథలుగా మలిచారని పేర్కొన్నారు. నిశాంత్ కథల సంపుటి ద్వారా తెలంగాణ ప్రాంతం చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని వెల్లడించారు. అమెరికాలో నివసిస్తున్న నిశాంత్ తెలంగాణ నేలతో తన అనుబంధాన్ని, అనుభూతులను , ప్రవాన జీవన అనుభవాలను ఆంగ్లంలో కథలుగా రాశాని తెలిపారు.

ఈ కథల సంపుటిని అమెరికాలోని ప్రఖ్యాత ప్రచురణా సంస్థ ముద్రించిందని అన్నారు. భవిష్యత్‌లో మన దేశానికి పేరు తెచ్చే ప్రఖ్యాత రచయితగా ఎదుగుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఈ పుస్తకంపై పలువురు సాహితీవేత్తలు ముఖాముఖి చర్చ జరిపారు.

ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, రచయిత నిషాంత్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి వనం జ్వాలా నర్సింహారావు, సామాజిక విశ్వేషకులు ఐ.వి రమణరావు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ బుక్‌ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, సుపరిపాలన మరియు పౌర భాగస్వామ్యంతో అందరికీ, అన్ని చోట్ల పౌరులకు ఆనందం అందించడానికి కట్టుబడి ఉంది : తపాలా శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:పోస్టల్ డిపార్ట్‌మెంట్ పరిశుభ్రత మరియు సుపరిపాలన కోసం ప్రత్యేక ప్రచారం 2.0ని అక్టోబర్ 2 నుండి 31, 2022 వరకు నిర్వహించింది, తరువాత నవంబర్ 2022 నుండి ఆగస్టు 2023 వరకు ప్రతి నెలా కొనసాగించబడింది.

ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ అక్టోబర్ 2023లో స్పెషల్ క్యాంపెయిన్ 3.0 సందర్భంగా గత 10 సంవత్సరాలుగా పరిశుభ్రత ప్రయత్నాల ముగింపు దిశగా పని చేస్తోంది. ప్రచారం సందర్భంగా జాతీయ పోస్టల్ వారంలో భాగంగా, అనేక “పౌర భాగస్వామ్యం '' కార్యక్రమాలకు కూడా ప్రణాళిక చేశారు.

డిపార్ట్‌మెంట్ కస్టమర్‌లకు సేవా వాతావరణాన్ని మెరుగుపరచడానికి మరియు తన ఉద్యోగుల కోసం పని వాతావరణాన్ని మెరుగుపరచడానికి శాశ్వతమైన నిబద్ధతతో పనిచేస్తోంది. అనేక హరిత పద్ధతులను అవలంబించింది అలాగే ఇండియా పోస్ట్‌తో అనుబంధించబడిన సేవా అనుభవాన్ని మెరుగుపరచాలనే తపనతో దాని పరిమిత వనరులను వినూత్న పద్ధతులలో వినియోగిస్తోంది. బలమైన మరియు విస్తృత పౌర సంబంధాలతో, “పౌర భాగస్వామ్యం” విధానం తన అన్ని ప్రత్యేక కార్యక్రమాలలో అంతర్లీనంగా ఉంటుంది.

పోస్టల్ హెడ్‌క్వార్టర్స్ డాక్‌భవన్ లో ప్రత్యేక ప్రచారం 2.0 ను అమలు చేసారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న అన్ని 24,000 ఫీల్డ్ సబ్ పోస్టాఫీసులలో 2022 అక్టోబర్ 2 నుండి 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్ట్ 2023 వరకు కొనసాగిన ప్రత్యేక ప్రచారంలో సాధించిన కొన్ని విజయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

సీలింగ్ వ్యాక్స్ వినియోగాన్ని ను నిలిపివేయడం – మెయిల్ బ్యాగ్‌లను భద్రపరచడానికి గతంలో ఉపయోగించిన సీలింగ్ వ్యాక్స్ దశలవారీగా తొలగించబడింది. ఇప్పుడు పర్యావరణ అనుకూలమైన, పునర్వినియోగం రచదగిన సీల్స్‌తో భర్తీ చేయబడింది. ఈ పరివర్తన అన్ని మెయిల్ కార్యాలయాలలో విజయవంతంగా అమలు చేయబడింది, ఇది పర్యావరణ స్పృహతో తీసుకున్న చొరవను సూచిస్తుంది, ఇది మన పర్యావరణ వ్యవస్థను కాపాడడమే కాకుండా సిబ్బంది ఆరోగ్యాన్ని కూడా కాపాడింది.

గోడ చిత్రాలద్వారా పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేయడం – ఈ కాలంలో, స్థానిక సంస్కృతికి అనుగుణంగా పరిశుభ్రత సందేశాన్ని ప్రచారం చేయడానికి మొత్తం 888 గోడలకు పెయింట్ చేయబడింది.

# 11 నుంచి సావరిన్ గోల్డ్ బాండ్ల కొనుగోళ్లకు దరఖాస్తుల ఆహ్వానం.. గ్రామ్ బంగారం ధరెంతంటే..?!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:బంగారం కొనుక్కోవాలని భావిస్తున్నారా.. ఫిజికల్ గోల్డ్‌తోపాటు అంతే విలువ గల బాండ్లు కూడా కొనుగోలు చేయొచ్చు. అందుకోసం భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) .. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో దశ గోల్డ్ బాండ్ స్కీమ్ జారీ చేస్తున్నది. ఈ మేరకు సావరిన్ పసిడి బాండ్ల తేదీలను ఆర్బీఐ ప్రకటించింది. ఈ నెల 11 నుంచి 15 వరకు దరఖాస్తు చేసుకున్న వారికి బాండ్లు జారీ చేస్తుంది.

తాజాగా జారీ చేయనున్న బంగారం సావరిన్ బాండ్ ‘గ్రామ్’ ఇష్యూ ధర రూ.5,923గా ఆర్బీఐ నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో బాండ్లు కొనుగోలు చేసే వారికి గ్రామ్‌పై రూ.50 రాయితీతో జారీ చేసే ఇష్యూ ధర రూ.5873 అవుతుంది.

బంగారం కొనుగోళ్లను తగ్గించడానికి 2015 నవంబర్‌లో కేంద్రం ఈ పథకం తెచ్చింది. బాండ్ల సబ్‌స్క్రిప్షన్‌కు ముందు వారంలో చివరి మూడు రోజుల్లో 24 క్యారట్ల బంగారంపై ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ అసోసియేసన్ నిర్ణయించిన సగటు ధరపై గ్రామ్ బంగారం ధర ఆర్బీఐ ఖరారు చేస్తుంది.

గోల్డ్ సావరిన్ బాండ్లు కొనుగోలు చేసేవారు ఒక గ్రామ్ ? ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు అత్యధికంగా నాలుగు కిలోలు, ట్రస్టులు 20 కిలోల వరకూ కొనుగోలు చేయొచ్చు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.